



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 సంచిక :142 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 27 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :142 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 27 JANUARY 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur*







## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- విజయవాడ మున్సిపల్ గ్రౌండ్ లో జాతీయ జెండా ఎగురవేసిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడలో జాతీయ జెండా ఎగురవేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్**

పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గత ప్రభుత్వం భారీ అప్పులు చేసి సమస్యలు సృష్టించిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ వచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. ప్రజలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కలగాలనేదే తమ నినాదమని పేర్కొన్నారు. ప్రభుత్వ పది సూత్రాల అమలు ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధిస్తామని ఆయన వివరించారు.

## ఢిల్లీలో ఘనంగా ... గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి



- రిపబ్లిక్ డే సంబురం
- ఢిల్లీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి
- చీఫ్ గెస్టుగా హాజరైన ఇండోనేషియా అధ్యక్షుడు 9 కిలోమీటర్ల మేర పరేడ్
- 31 శకటాల ప్రదర్శన మెరిసిన నారీశక్తి కవాతు

వివరాలు 2లో..

## కడపలో ఫ్లెక్సీ వార్.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు యాంటీగా బ్యానర్లు



పెన్ పవర్ డెస్క్:ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు బిగ్ షాక్..కడపలో ఆర్ట్స్ కాలేజీ వద్ద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉద్దేశిస్తూ ఫ్లెక్సీలు వెలిశాయి. 21తో గేమ్ ఛేంజర్ అవ్వలేం..50 తీసుకోవాలి అంటూ బ్యానర్లు పెట్టారు. మరోవైపు వైసీపీ కార్యకర్తలు భయపడరని.. జై జగన్, జోహార్ వైఎస్సార్ అంటూ ఫ్లెక్సీలు కట్టారు. దీంతో కడపలో హాట్ టాపిక్ గా ఫ్లెక్సీల వ్యవహారం మారింది. మరి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , జగన్ కు సంబంధించిన ఫ్లెక్సీలు ఎవరు ఏర్పాటు చేశారనే దానిపై ఇంకా క్లారిటీ రాలేదు.

## రాజ్ భవన్ లో ఎట్ హెూం... హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్...

- రిపబ్లిక్ డే వేడుకల అనంతరం విజయవాడలో ఎట్ హెూం కార్యక్రమం
- హాజరైన కూటమి ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు
- అతిథులకు అల్పాహార విందు ఇచ్చిన గవర్నర్ అబ్దుల్ నజీర్

పెన్ పవర్ డెస్క్:రిపబ్లిక్ డే వేడుకలు ముగిసిన అనంతరం, విజయవా డ రాజ్ భవన్ లో ఎట్ హెూం కార్యక్రమం నిర్వహించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వ ప్రము ఖులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి

వివరాలు 2లో..



## రిపబ్లిక్ డే పరేడ్ లో ఏపీ శకటం కాన్సెప్ట్ ఇదే!

- ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో రిపబ్లిక్ డే వేడుకలు
- ఏటికొప్పాక బొమ్మలు కాన్సెప్ట్ తో ఏపీ శకటం
- అందరి దృష్టిని ఆకర్షించిన ఏపీ శకటం

పెన్ పవర్ డెస్క్: భారత రిపబ్లిక్ డే (జనవరి 26) సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో నిర్వహించిన పరేడ్ కార్యక్రమం దేశ సమగ్రతను, సత్తాను, సాంస్కృతిక వైవిధ్యాన్ని, రక్షణ రంగ పాటవాన్ని చాటేలా అత్యంత ఘనంగా సాగింది. ఈ రిపబ్లిక్ డే పరేడ్ లో వివిధ రాష్ట్రాల శకటాలు అందరినీ ఆలరించాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కూడా శకటం ఈ పరేడ్ లో పాల్గొంది. ఏపీ శకటాన్ని ప్రఖ్యాత ఏటికొప్పాక లక్క బొమ్మల కాన్సెప్ట్ తో రూపొందించారు. ఎటు చూసినా నునుపుగా ఉండేలా తయారు చేసే

వివరాలు 2లో..



## ఏటికొప్పాక బొమ్మలతో ఏపీ శకటం... కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం



- ఢిల్లీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు
- ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఏపీ శకటం ప్రదర్శన
- రాష్ట్రం గర్వించదగిన అంశం అంటూ పవన్ స్పందన

పెన్ పవర్ డెస్క్:ఢిల్లీలో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఏపీ శకటాన్ని ప్రదర్శించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఏపీకి సంబంధించి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏటికొప్పాక లక్క బొమ్మలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన శకటం ప్రదర్శించడం రాష్ట్రం గర్వించదగిన అంశం అని పేర్కొన్నారు. ఏటికొప్పాక బొమ్మలకు ప్రాచుర్యం

వివరాలు 2లో..

## పేదలకు గృహనిర్మాణ శాఖ మంత్రి గుడ్ న్యూస్



- త్వరలో పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున స్థలాలు అందజేస్తామన్న మంత్రి కొలుసు పార్థసారధి
- రాష్ట్ర వ్యాప్తంగా 1.14 లక్షల గృహ నిర్మాణాలు పూర్తయ్యాయన్న మంత్రి పార్ధసారధి
- ఫిబ్రవరి 1న సీఎం చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్లు అప్పగింత

వివరాలు 2లో..

## ఘోర రోడ్డు ప్రమాదం... అదుపుతప్పి ఆటోలపై పడిన కంటైనర్.. ఏడుగురు మృతి




పెన్ పవర్ డెస్క్:వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మామునూరు పీఎస్ సమీపంలో రైలు పట్టాల లోడ్ తో వస్తున్న కంటైనర్ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆటోలపై పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు స్పాట్ లోనే చనిపోగా..ఇద్దరు

వివరాలు 2లో..

## నాకు 'పద్మభూషణ్' ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు



పెన్ పవర్ డెస్క్:సినీ రంగంలో విశేష రీతిలో విజయాలు అందుకుంటూ, అటు రాజకీయ రంగంలోనూ, మరోవైపు సామాజిక సేవా దృక్పథంలోనూ తనదైన రీతిలో ముందుకు వెళుతున్న నందమూరి బాలకృష్ణను పద్మభూషణ్ పురస్కారం వరించిన సంగతి తెలిసిందే. కేంద్రం నిన్న బాలయ్యకు పద్మభూషణ్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో, బాలకృష్ణ స్పందించారు. తనకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. తనకు పద్మ అవార్డు ప్రకటించగానే, ఎంతోమంది స్పందించి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారని,

వివరాలు 2లో..

- పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్
- అందరికీ వినమ్రంగా ధన్యవాదాలు తెలిపిన బాలయ్య
- ముఖ్యంగా, అభిమానులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని వెల్లడి

## ఎడిటర్ వ్యూ

### ఢిల్లీలో హంగ్... పార్టీలకు ఖంగ్ ?

మరో పది రోజులలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. మొత్తం డెబ్బై స్థానాలు ఉండే శాసనసభకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగుతోంది. అదే నెల 8వ తేదీన ఫలితాలు వెలువడతాయి. ఈసారి ఢిల్లీ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతోంది.

అధికారంలో ఉన్న ఆప్ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీల మధ్య హోరాహోరీగా పోటీ నడుస్తోంది. మధ్యలో కాంగ్రెస్ కూడా చేరింది. ఆ పార్టీకి కొన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో మంచి బలం ఉంది. పదిహేనేళ్ళ పాటు ఢిల్లీని ఏలిన కాంగ్రెస్ కి కొన్ని వర్గాలలో బలమైన ఓటు బ్యాంక్ ఉంది.దాంతో కీలకమైన అసెంబ్లీ నియోజకవర్గాలలో త్రిముఖ పోరు సాగుతోంది. కాంగ్రెస్ ఈ భీకరమైన పోరులో గెలుస్తుందా అంటే ఏమో తెలియదు కానీ ఆ పార్టీ ఓట్లు గణనీయంగా పట్టుకుని పోతే అది అంతిమంగా ఆప్ అధికారానికి చేటు తెస్తుంది అని అంటున్నారు.ఇక బీజేపీ విషయం తీసుకుంటే 2020 అసెంబ్లీ ఎన్నికల కంటే కూడా ఈసారి బలాన్ని బాగా పెంచుకుంది. డబుల్ ఇంజన్ సర్కార్ అన్న ప్రచారం ఈసారి ఢిల్లీ వీధులలో మారు మోగుతోంది. దాంతో గతం కంటే బీజేపీకి ఎక్కువ ఆదరణ దక్కుతోంది. అయితే అది అధికారం దక్కించుకేటంతగా ఉంటుందా అన్నది చర్చగా ఉంది.

ఇక ఆప్ గత పన్నెండేళ్ళుగా నాన్ స్టాప్ గా అధికారంలో ఉంది. ఆ పార్టీ విషయంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు అని అంటున్నారు ఈసారి ఆప్ కి బదులుగా బీజేపీని ఎన్నుకోవాలని భావిస్తున్న వర్గాలు పెరిగాయని చెబుతున్నారు. కేజ్రీవాల్ క్రేజ్ కూడా గతంతో పోలిస్తే తగ్గుతోంది.ఆప్ లో కూడా వర్గ పోరు అధికార పార్టీలో ఉండాల్సిన జాడ్యాలు అన్నీ కూడా కలగలిసి చీపురు పార్టీకి కొత్త భారాన్ని కలిగిస్తున్నాయని అంటున్నారు. అయితే గతంలో దక్కిన 60కి పైగా సీట్లు ఈసారి దక్కకపోయినా సగానికి సగం అయినా ఆప్ కి వస్తాయన్న విశ్లేషణలు ఉన్నాయి.అదే కనుక జరిగితే మాత్రం ఢిల్లీలో మ్యాజిక్ ఫిగర్ అయిన 36 సీట్లు ఏ పార్టీకి దక్కే సూచనలు ఉండవని అంటున్నారు. అపుడు హంగ్ రావచ్చు అని చెబుతున్నారు. కొన్ని సర్వేలు కూడా ఇదే విషయం చెబుతున్నాయి. అయితే ఆప్ కి ఏ ముప్పయి సీట్లో దక్కి కాంగ్రెస్ కి ఆరేడు సీట్లు దక్కినా ఆప్ కాంగ్రెస్ కలసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు అని అంటున్నారు.అదే సమయంలో బీజేపీకి మాత్రం హంగ్ వస్తే ఆ చాన్స్ అసలు ఉండదని అంటున్నారు. బీజేపీ కచ్చితంగా 36 సీట్లకు పైగా తెచ్చుకుంటేనే అధికార పీఠం ఎక్కగలదు. మరి కాంగ్రెస్ ఇక్కడ రాజకీయం మార్చడానికి తగిన భూమికను పోషిస్తోంది. కాంగ్రెస్ తాను బలపడి కొన్ని సీట్లు సాధిస్తే అది ఆప్ కి సహాయంగా ఎన్నికల తరువాత మారవచ్చు. అలా కాకుండా తాను గెలవకుండా ఓట్లు భారీగా చీలిస్తే మాత్రం అది బీజేపీకి ప్లస్ అవుతుంది. అపుడు ఆప్ అధికారానికి దూరం అవుతుంది అని అంటున్నారు. ఈ విధంగా ఢిల్లీ రాజకీయ సమీకరణలు ఉన్న నేపథ్యంలో హంగ్ వస్తే ఎవరు ఖంగు తింటారో అన్నది చర్చగా ఉంది.

# ఢిల్లీలో ఘనంగా గణతంత్ర వేడుకలు..

దిల్లీ: గణతంత్ర వేడుకల సందర్భంగా దిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. సైనిక బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని తీసుకురావడం ఈసారి ప్రత్యేకత. వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర మంత్రులు తదితరులు పాల్గొన్నారు

'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే ఇతివృత్తంతో ఈసారి కవాతులో పాల్గొనే శకటాలకు రూపకల్పన చేశారు. బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీబ్యారెల్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కర్తవ్య పథ్‌పై హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. రాష్ట్రపతి భవన్ నుంచి ఎర్రకోట వరకు 9 కిలోమీటర్ల మేర రిపబ్లిక్ డే పరేడ్ ఏర్పాటు చేశారు. రాష్ట్రాలు, యూటీలు, కేంద్ర శాఖలకు చెందిన 31 శకటాలను ప్రదర్శిస్తున్నారు.

**గణతంత్ర వేడుకలు.. ఆకర్షించిన ప్రధాని తలపాగా..**

దిల్లీ: దేశ ప్రజలు 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దేశ రాజధాని దిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా ) అందరి దృష్టిని ఆకర్షించింది. ఎరుపు, పసుపు కలగలిసిన వర్ణంతో ప్రత్యేకంగా ఉంది. రాజస్థాన్ సంస్కృతికి ప్రతీకగా ఆయన 'సఫా'ను ధరించారు. ఏటా స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకలకు ప్రధాని మోదీ విభిన్నమైన తలపాగాలు ధరించి హాజరవుతారు. దేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించేలా ఆయన జాగ్రత్త తీసుకొంటారు. 2024 గణతంత్ర వేడుకల్లో కుంకుమ, గులాబీ, తెలుపు, పసుపు రంగులతో కూడినది మోదీ ధరించారు. ఇది గుజరాత్ సంస్కృతికి అద్దంపట్టింది.

2023లో మహారాష్ట్రకు చెందిన 'ఫెటా'.. 2022లో రిపబ్లిక్‌డే వేడుకల్లో ఉత్తరాఖండ్‌కు చెందిన టోపీని ధరించారు. 2021లో గుజరాత్‌లోని జామ్‌నగర్

సంస్కృతిని ప్రతిబింబించే 'హలారీ పగ్డీ' ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇది సాంస్కృతిక వారసత్వ ప్రాముఖ్యాన్ని మాత్రమే కాకుండా.. ప్రాంతీయ హస్తకళల నైపుణ్యాన్ని కూడా తెలియజేస్తుంది. 2020లో గణతంత్ర వేడుకల్లో కుంకుమ రంగులోని 'బంధేజ్' తలపాగాను ధరించారు. ఇది రాజస్థాన్, గుజరాత్ ప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించింది.

# రిపబ్లిక్ డే పరేడ్ లో ఏపీ శకటం కాన్సెప్ట్ ఇదే!

- మొదటి పేజీ తరువాయి

ఈ లక్క బొమ్మలు సృజనాత్మకతకు మారుపేరులా నిలుస్తాయి. ప్రధాని నరేంద్ర మోదీ కూడా వివిధ సందర్భాల్లో ఏటికొప్పాక బొమ్మల విశిష్టతను కొనియాడారు. దేశ విదేశాల్లో ఎంతో ఖ్యాతి పొందిన ఈ బొమ్మలే కాన్సెప్ట్ గా నేడు ఏపీ శకటం రిపబ్లిక్ డే వేడుకల్లో అందరి దృష్టిని ఆకర్షించింది. ఏపీ శకటం ముందు భాగంలో వినాయకుడి బొమ్మ, వెనుకభాగంలో వెంకటేశ్వరస్వామి బొమ్మలు ఏర్పాటు చేశారు. బొమ్మలు బొమ్మలు... ఏటికొప్పాక బొమ్మలు అంటూ సాగే గీతానికి కొందరు కళాకారులు నర్తిస్తుండగా, ఏపీ శకటం ముందుకు సాగిపోయింది.

## ఘోర రోడ్డు ప్రమాదం... అదుపుతప్పి ఆటోలపై పడిన కంటైనర్.. ఏడుగురు మృతి

- మొదటి పేజీ తరువాయి

ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మృతి చెందారు. మరి కొంత మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి వచ్చిన అధికారులు,పోలీసులు క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం అందుతోంది. లారీ ఖమ్మం నుంచి వరంగల్ వెళ్తోంది..ఆటో కూడా వరంగల్ వెళ్తుండగా మామునూరు బెటాలియన్ సమీపంలో ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్టు తెలుస్తోంది. లారీ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ప్రమాదంతో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రోడ్డుకిరువైపులా కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్

అయ్యింది. రోడ్డుపై పడ్డ రైలు పట్టాలను పోలీసులు తొలగిస్తున్నారు. మృతులంతా కూలి పనులు చేసుకునే వాళ్లుగా పోలీసులు చెబుతున్నారు. కొన్ని మృతదేహాలను గుర్తుపట్టడం కష్టంగా మారింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## నాకు 'పద్మభూషణ్' ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- మొదటి పేజీ తరువాయి

వారందరికీ ధన్యవాదాలు తెలుపుకుం టున్నానని వివరించారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో పాలుపంచుకున్న సహచర నటీనటులు, టెక్నీషియన్లు, ప్రొడ్యూసర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, కుటుంబసభ్యులు, యావత్ సినీ రంగానికి మొత్తం కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు.

ముఖ్యంగా, ఈ సందర్భంగా అభిమానులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. నా వెన్నంటే ఉండి, అనుక్షణం ప్రోత్సహిస్తున్న అభిమానులకు, నాపై అమితమైన ఆదరాభిమానాలు ప్రదర్శిస్తున్న ప్రేక్షకులకు ఎప్పటికీ రుణపడి ఉంటాను అని బాలకృష్ణ తెలిపారు. ఇక, ఇతర పద్మ అవార్డు గ్రహీతలందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని వెల్లడించారు.

## పేదలకు గృహనిర్మాణ శాఖ మంత్రి గుడ్ న్యూస్

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో పేద ప్రజలకు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలో రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున స్థలాలు అందజేస్తామని తెలిపారు. నిన్న ఆయన విజయవాడలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1.14 లక్షల గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయని చెప్పారు. ఫిబ్రవరి 1న పశ్చిమ గోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం తేతలిలో జరిగే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు లబ్ధిదారుల చేతికి ఇంటి తాళాలు అందిస్తారని చెప్పారు. అదే రోజు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇళ్లకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయడం జరిగిందన్నారు. పీఎంఏవై కింద ఈ ఏడాది డిసెంబర్ నాటికి రాష్ట్రంలో ఏడు లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

## ఏటికొప్పాక బొమ్మలతో ఏపీ శకటం... కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం

- మొదటి పేజీ తరువాయి

కల్పించాలని, కళాకారుల నైపుణ్యం ప్రపంచానికి చాటిచెప్పాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. "రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి... రాష్ట్రానికి వచ్చే అతిథులకు ఇచ్చే జ్ఞాపికలలో ఏటికొప్పాక బొమ్మలను భాగం చేయడం జరిగింది. గతంలో ఈ బొమ్మల తయారీ కళలో నైపుణ్యం చాటినందుకు ఇద్దరు కళాకారులు రాష్ట్రపతి అవార్డు అందుకున్నారు. ఇవాళ ఏటికొప్పాక బొమ్మలతో కూడిన శకటాన్ని రిపబ్లిక్ డే పరేడ్ లో ప్రదర్శించిడం కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం" అని పవన్ కల్యాణ్ వివరించారు.

## రాజ్ భవన్ లో ఎట్ హెూం... హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్...

- మొదటి పేజీ తరువాయి

నారా భువనేశ్వరితో కలిసి ఈ కార్యక్రమానికి విచ్చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నారాయణ, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, సవిత, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు, ఏపీ హైకోర్టు సీజే, జడ్జిలు, సీఎస్, డీజీపీ, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. ఎట్ హెూం సందర్భంగా గవర్నర్... అతిథులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసభరితంగా సాగింది.

## : సీఎం చంద్రబాబు వినూత్న ప్రెస్ మీట్.. ఏఐతో లైవ్ కవరేజీ

**టెక్నాలజీ వాడకంలో సీఎం చంద్రబాబు ఎల్లప్పుడూ ముందంజలోనే**

**ఉండవల్లి నివాసంలో ఏఐ కెమెరాలతో ఏర్పాట్లు**

**సొంత ఖర్చుతో ఏర్పాట్లు చేయించిన మంత్రి నారా లోకేశ్**



అత్యాధునిక సాంకేతికత వినియోగంలో ఎల్లప్పుడూ ముందుండే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా మరో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తొలిసారి కెమెరామెన్లు, వీడియోగ్రాఫర్లు లేకుండానే ఏఐ వ్యవస్థతో ప్రెస్ మీట్ నిర్వహించారు. కృత్రిమ మేధ సాయంతో ప్రెస్ మీట్ ను లైవ్ కవరేజీ అందించారు. దీనికోసం ఉండవల్లిలోని తన నివాసంలో ఏఐ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం కావడంతో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ మంత్రి నారా లోకేశ్ అంగీకరించలేదు. సొంత నిధులు వెచ్చించి లోకేశ్ స్వయంగా ఈ ఏర్పాట్లు చేయించారు. సమావేశ మందిరంలో నాలుగు కెమెరాలతో మల్టీవీడియో కెమెరా వ్యవస్థను ఏర్పాటు చేశారు. హాల్ లోకి ఎంటరైన సీఎం చంద్రబాబు.. ఇందులోని ఓ కెమెరాకు సూచనలు ఇవ్వడంతో లైవ్ ప్రారంభమైంది. చంద్రబాబు దావోస్ పర్యటన విశేషాలు చెబుతుండగా.. సీఎంను కేంద్రంగా చేసుకుని, ఆయన సెంటర్ ఫ్రేమ్ లో ఉండేలా సర్దుబాట్లు చేసుకుంటూ ఏఐ వ్యవస్థ వీడియో ఔట్‌పుట్ ఇచ్చింది. కాగా, ప్రెస్ మీట్ లైవ్ కవరేజీకి దాదాపు 8 మంది కెమెరామన్లు, సిబ్బంది అవసరం.. అయితే, ఏఐ వ్యవస్థ ద్వారా ఒక్కరితోనే ఈ పనంతా చక్కబెట్టవచ్చు. దీంతో ప్రెస్ మీట్ జరుగుతున్న హాల్ లో వీడియోగ్రాఫర్ల హడావుడి, అనవసర గందరగోళం తప్పుతుంది.

## ప్రధాని మోదీకి కూడా మన శకటం నచ్చింది: సీఎం చంద్రబాబు

**ఢిల్లీలో వేడుకగా రిపబ్లిక్ డే**

**ఏపీ నుంచి ఏటికొప్పాక బొమ్మలతో కూడిన శకటం ప్రదర్శన**

**మోదీ సహా ప్రముఖలందరూ మన శకటం పట్ల ఆసక్తిచూపారన్న చంద్రబాబు**



దేశ రాజధాని ఢిల్లీలో నేటి రిపబ్లిక్ డే వేడుకల్లో అందమైన ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఏపీ శకటం అందరినీ ఆకట్టుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీకి కూడా మన శకటం నచ్చిందని అన్నారు. ఇతర ప్రముఖులు కూడా ఏపీ శకటం పట్ల ఆసక్తి ప్రదర్శించారని తెలిపారు. ఏటికొప్పాక బొమ్మలు కళాకారుల సృజనాత్మకతకు మారుపేరు అని చంద్రబాబు అభివర్ణించారు. ఏపీ శకటం రూపకల్పనలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న ఏపీఓ చల్లంగి రాంప్రసాద్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జనవరి 26:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో గూడెం కొత్త వీధి మండల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏ పీ ఓ చల్లంగి రాంప్రసాద్ కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు రాంప్రసాద్ ను అభినందించారు.




# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా





**నిఘా నిద్దర పోతుందా....?**

**:ఏజన్సీ లో సారా జోరు....చోద్యం చూస్తున్న అధికారులు..**

**: సారా తరలిస్తూ పట్టు బడుతున్నా...పరిష్కారం శూన్యం..**

**: కురుపాం , జియ్యమ్మ వలస మండలాల్లో సారా విక్రయాలు జోరు...**

**:విచ్చల విడిగా బెల్ట్ షాపులు ....**

**: ఏ. టి.ఎం.(ఎనీ టైం మందు ) గా మారిన బెల్ట్ షాపులు...**

**: ప్రభుత్వ తీరు పై మండి పడుతున్న అక్క,చెల్లెమ్మలు...**

**:అక్రమ సారా, బెల్ట్ వ్యాపారుల నుంచి నెలసరి వసూళ్లకు పాల్పడుతున్న ఉద్యోగులు....?**

కురుపాం

, పెన్ పవర్, జనవరి -

**26.**పార్వతీపురం మన్యం జిల్లా లోని కురుపాం నియోజకవర్గం లో అటు అబ్కారీ, ఇటు పోలీసు శాఖా అధిలికారుల ఆద్వర్యంలో గస్తి కాయాల్సిన నిఘా నిద్దర పోతుందా....లేక...అక్రమార్కులు ఇచ్చే కాసుల కక్కుర్తి కోసం కళ్ళు మూస్తోందా..? అని ఆరోపణలు వినిపిస్తున్నాయి...రాష్ట్ర ప్రభుత్వం అక్రమ వ్యాపారాలకు స్వస్తి పలకాలని భావిస్తుంటే... కురుపాం నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏల్విన్ పేట,చిన మేరంగి పరిధి లో మాత్రం ఈ టిడిపి ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన ఏడు నెలల్లో విపరీతంగా నాటు సారా వంట కాలు, విక్రయాలు, బెల్ట్ షాపులు నిర్వహణ పెరిగి పోయినట్లు అక్క చెల్లెమ్మలు లబోదిబో మంటున్నారు. ఎనీ టైం మందు (ఏ. టీ.ఎం) లుగా బెల్ట్ షాపులు నిర్వహణ గుప్ చుప్ గా వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్థిల్లుతుంది. ఇదిలా వుండగా ఎజన్సీ నుంచి నాటు సారా కురుపాం, జియ్యమ్మవలస మండలాల్లో పలు గ్రామాలకు ఏరులై పారుతోంది...

### తెలిసినా తెలియనట్లు....?

సారా విక్రయాలు...వంటకాలు ఎక్కడ జరుగుతున్నాయి...సరుకు ఎక్కడికి వెళుతుంది...అన్న విషయం తెలిసినా తెలియనట్లు సంబంధిత అబ్కారీ అధికారులు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. అబ్కారి శాఖ లో కొంత మంది సిబ్బంది అక్రమ వ్యాపారుల కు ముందస్తు సమాచారం ఇచ్చి కాసులు వసూళ్లు కు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.. వీరికి అధికార పార్టీ నాయకులే సపోర్టు గా నిలుస్తున్నట్లు సమాచారం.

### మొక్కు బడి తనిఖీలు....

ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠత్మకంగా గంజాయి, నాటు సారా విక్రయాలను అరికట్టాలని ధృఢ సంకల్పంతో ఉన్నప్పటికీ కొంత మంది సిబ్బంది చేతి వాటం వలన ఆశయం పక్క దారి పడుతుంది..కురుపాం నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉన్నప్పటికీ కురుపాం, గుమ్మ లక్ష్మీపురం సర్కిల్ ఒకటి, జియ్యమ్మ వలస , గరుగుబిల్లి, కొమరాడ ఒక సర్కిల్ ఒక పరిధిలో ఉండటం మరింత అక్రమ వ్యాపారుల కు అలుసు గా ఉన్నట్లు తెలుస్తోంది.

### నిఘా నిద్దరోతుందా....?..

అక్రమ సారా వ్యాపారానికి అడ్డు కట్ట వేయాల్సిన అబ్కారీ అధికారులు తీరు పై పలు ఆరోపణను వినిపిస్తున్నాయి. అర్ధ రాత్రి నుంచి అక్రమ వ్యాపారం చురుగ్గా జరుగుతున్నా...సమాచారం ఉన్నా చూసి చూడనట్లు అధికారులు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఏది ఏమైనా ప్రభుత్వ లక్ష్యం కు గండి కొడుతున్న అధికారుల పైన....ప్రజా ఆరోగ్యం పై ప్రభావితం చూపుతున్న అక్రమ వ్యాపారం పై ఉన్నత అధికారులు దృష్టి సారించాల్సి ఉంది...

# కమనీయం.. రమణీయం...







**అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**అలరించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన లు, కదిలిన ప్రగతి శకటాలు**

**జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 446 మందికి ప్రతిభా పురస్కారాల ప్రదానం**

**సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబిస్తూ స్టాళ్ల ఏర్పాటు, లబ్ధిదారులకు పత్రాల అందజేత**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్టణం, జనవరి 26. :** విశాఖపట్టణం పోలీస్ పరేడ్ మైదానంలో ఆది వారం నిర్వహించిన 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్వాంతత్ర్య సమరయోధులు, పద్మ అవార్డుల విజేతలు, రా జకీయ ప్రముఖులు, న్యాయ, పరిపాలనా అధి కారులు వేడుకల్లో భాగస్వామ్యం కాగా.జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమ ర్పించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా డీసీపీ మేరీ ప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ ఓపె న్ టాప్ వాహనంపై మైదానాన్ని సందర్శించా రు. అనంతరం పరేడ్ కమాండర్ ఎన్.వి. రమణ సారథ్యంలో మార్చ్ ఫాస్ట్ మొదలు కాగా పోలీస్ సిబ్బంది, ఎన్.సి.సి. క్యాడెట్లు కవాతు నిర్వహిం చారు. వారి నుంచి కలెక్టర్, వేదికపై ఆశీనులైన ఇతర అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. శాంతికి చిహ్నం, జాతి సమైక్య తను చాటి చెబు తూ జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు జాతీ య జెండా రంగులతో కూడిన బెలూన్లను గాలి లోకి ఎగురవేశారు. అనంతరం జిల్లా ప్రగతి విశేషాలను వివరిస్తూ కలెక్టర్ అభివృద్ధి నివేది కను చదివి వినిపించారు.గణతంత్ర దినోత్సవా న్ని పురస్కరించుకొని పోలీసు పరేడ్ మైదానం లో ఆదివారం ఏర్పాటు చేసిన వేడుకలు అట్ట హాసంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ పా ఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృ తిక ప్రదర్శనలు, వివిధ విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన అందరినీ ఆక ట్టుకున్నాయి. దేశభక్తిని,దేశ సమగ్రతను చాటి చెప్పాయి. దేశభక్తి గీతాలతోగేయాలతో నృత్యా లతో విద్యార్థినీ, విద్యార్థులు అందరినీ అలరిం చారు. నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థులచే వందేమాతరం. అందామ అందరం అనే గేయ నృత్య ప్రదర్శనతో ప్రారంభ మైన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆసాంతం అలరింపజేశాయి. పాడుదమా స్వేచ్ఛా గీతం అంటూ ప్రభుత్వ క్వీన్ మేరీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, నెత్తురు మరిగి తే.. ఎత్తర జెండా అంటూ తోటగరువు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, బాలలం మేం.. బాలలం మేము అంటూ బాల భవన్ పాఠశాల విద్యార్థులు, చక్ దే ఇండియా పేరుతో ఆనం దపురం కేజీబీవీ పాఠశాల విద్యార్థులు, జగతి సిగలో.. జాబిలమ్మకు వందనం అంటూ క్యాథ రిన్ విద్యార్థులు, నమో నమో భారతాంబే అనే పాటకు, అనన్య భారతం అంటూ సేక్రడ్ హార్ట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గేయ నృత్య ప్రదర్శనలు చేశారు. వేడుకకు హాజరైన అధికా రులు, ప్రముఖులు కరచాల ధ్వనులతో విద్యా ర్థులను అభినందించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబించేలా జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వ ర్యంలోని ప్రగతిని తెలియజేస్తూ తొమ్మిది శక టాల ప్రదర్శన నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ విశాఖపై జీవీఎంసీ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంపై విద్యాశా ఖ, ఎస్ఎస్ఏ, దీపం-2 పథకంపై సివిల్ సప్లైస్, నా ఆరోగ్యం - నా హక్కు అనే అంశంపై వైద్యారోగ్య శాఖ, పేదరికం లేని సమాజమే - మన ప్రభుత్వ ఆశయం అనే అంశంపై డీఆర్డీఏ, మహి ళా సాధికారతను తెలియజేస్తూ స్త్రీ, శిశు సంక్షే మ శాఖ, పీఎం సూర్యఘర్ విశిష్టతను తెలియ జేస్తూ ఈపీడీసీఎల్, ప్రగతికి 10 సూత్రాల స్వ ర్ణాంధ్ర సాకారం అనే అంశంపై గృహ నిర్మాణ శాఖ, వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కార్యాచరణ అనే అంశాలతో కూడిన ఆయా శాఖలు శకటాలను ప్రదర్శించా యి. వీటితో పాటు ఆయా విభాగాల అధికా రులు, సిబ్బంది కవాతు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. సంబంధిత ఏర్పాట్లను ఇన్ ఛార్జి అధికారి అయిన సాంఘిక సంక్షేమ శాఖ డీడీ పర్యవేక్షించారు.ప్రగతిని విశేషాలను తెలుపుతూ స్టాళ్లు, నగదు ప్రోత్సహకాల అందజేత

వివిధ రకాల ఉత్పత్తులను, కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని వివరిస్తూ వ్యవసాయ, పశు సంవర్థక, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, మత్స్యశాఖ, ఐసీడీఎస్, డ్వామా, ఎస్సీ, బీసీ, గిరిజన సంక్షే మ శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేశా రు. స్టాళ్లను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు సందర్శించారు. వివిధ రకాల వస్తువులను ప్రదర్శనలో ఉంచారు. అలాగే మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూ.39.90 లక్షలతో సమకూర్చిన వివిధ పరికరాలను, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా కేజ్ యూనిట్లను, డస్ట్ బిన్లను, నగదు ప్రోత్సాహక పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ప్రగతి విశేషాలను తెలుపుతూ ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ విశాఖలిపై జీవీఎంసీ తయారు చేసిన శకటం అందరినీ విశేషంగా ఆకట్టుకొని ప్రథమ స్థానంలో నిలిచింది. పేదరికం లేని సమాజమే - మన ప్రభుత్వ ఆశయం అనే అంశంపై డీఆర్డీఏ ప్రదర్శించిన శకటం ద్వితీయ స్థానం సొంతం చేసుకోగా, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కార్యాచరణ అనే అంశంపై వీఎంఆర్డీఏ రూపొందించిన శకటం తృతీయ స్థానంలో నిలిచింది. ఇదిలా ఉండగా విద్యా శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రూపొందించిన శకటం ప్రోత్సాహక బహుమతి గెలుచుకుంది. కలెక్టర్ చేతుల మీదుగా ఆయా విభాగాల అధి కారులు బహుమతులు అందుకున్నారు.446 మందికి ప్రతిభా పురస్కారాలు ఉత్తమ సేవలందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా పురస్కారా లు అందజేశారు. ఐఏఎస్ అధికా రులు కె.ఎస్. విశ్వనాథన్, కె. మయూర్ అశోక్, ఇమ్మడి పృ థ్వీతేజ్, డిప్యూటీ కలెక్టర్లు కె. సంగీ త్ మాథుర్, సుధాసాగర్, డి.ఎస్. సునీత, జె. మాధవి కలె క్టర్ నుంచి ప్రతిభా పురస్కారాలు అందుకున్నా రు. వివిధ విభాగాల్లో ఉత్తమ పని తీరు కనబ రిచిన 28 మంది జిల్లా స్థాయి అధికారులు, మిగిలిన కింది స్థాయి అధికారులు,సి బ్బంది పురస్కారాలు స్వీకరించారు.

ఈ వేడుకల్లో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, ఎమ్మెల్సీ వరదు కళ్యాణి, ఉత్తర ఎమ్మెల్యే విష్టుకుమార్ రాజు, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్. భవానీ శంకర్, న్యాయ, పోలీసు, రెవెన్యూ అధికారులు, రాజకీయ ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు వెనక్కి తీసుకోవాలి

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి-26,**కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు తక్షణమే వెనక్కి తీసుకోవాలని రైతు సంఘాల సమన్వయ సమితి, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేసారు. జనవరి 26 "రి పబ్లిక్ డే" సందర్భంగా దేశ వ్యాప్త పిలుపులో భాగంగా పార్వతీపురం లో ప్రదర్శన నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రైతులు చేస్తున్న పోరాటాలను ఏ మాత్రం పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం మొండిగా వెళితే తీవ్ర పరిణామలు తప్పవని హెచ్చరించారు.

రైతు పండించే పంటలకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేసారు. దొడ్డి దారిన అమలు కు పూనుకున్న రైతు వ్యతిరేక నల్ల చట్టాలను, లేబర్ కోడ్ లను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

ఎం. ఎస్ స్వామి నాథన్ సిఫార్స్ ను అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేసి వేతనం, పని దినాలు పెంచాలని డిమాండ్ చేసారు.

పెరుగుతున్న ధరలు తగ్గించాలని, నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయాలనీ కోరారు. విశాఖ ఉక్కు ప్రభుత్వమే సమర్ధవంతం గా నడపాలని అన్నారు. తీపురం పురం పాత బస్ స్టాండ్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు జరిగిన ప్రదర్శన లో రైతు సంఘాల సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ బంటు దాసు సభ్యులు బుడితి అప్పల నాయుడు, మోనంగి భాస్కర్ , (భాష )

బొత్స నర్సింగ రావు, పి. సంగం, పాలక రంజిత్ కుమార్ లు,




సీపీఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు, నాయకులు రెడ్డి వేణు,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవ, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పోలా రమణి

సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పెదలా భాస్కర్ రావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శులు వై. మన్మధ రావు, బీవీ రమణ, శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి వి. ఇందిరా, రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ జిల్లా నాయకులు విశ్వేశ్వరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు, సుంకి సర్పంచ్ కరణం రవీంద్ర, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి లక్ష్మునాయుడు, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు గరుగుబిల్లి సూరయ్య, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు బంకురు సూరిబాబు, పడాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి గ్రామపంచాయతీ 4వార్డు సభ్యురాలు పదవికి రాజీనామా :-



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 26:**గ్రామపంచాయతీ 4వ వార్డు సభ్యురాలు రీమల ఝాన్సీరాణి మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాల వలన 4వ వార్డు సభ్యురాలి పదవికి శనివారం రాజీనామా చేయడం జరిగిందనీ, రాజీనామా పత్రాన్ని తన తండ్రి, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు తో కలసి మండల అభివృద్ధి అధికారి యు.ఎస్. వీ శ్రీనివాసరావుకు అందజేయడం జరిగిందని, రాజీనామాను మండల అభివృధి అధికారి ఆమోదించడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు

4వార్డ్ నుండి రీమల ఝాన్సీ రాణి ఎన్నికై సంవత్సరం అవుతుంది 56 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు

రీమలఝాన్సీరాణికి రేషన్ డీలర్ షిప్ రావడంతో తన వార్డు పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం

## కేర్ కార్పొరేట్ హాస్పటల్ లో కొర్రా బాలయ్యకు పూర్తి వైద్యం సహాయం చేసిన ఆదివాసి ట్రస్ట్

- ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కె.బి పడాల్:-

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 26 :-**అంతర్ల గ్రామంలో నేషనల్ హైవే రోడ్డు ప్రమాదంలో ఈనెల 21వ తేదీ, ఆదివాసి ట్రస్ట్ సభ్యుడు కొర్ర బాలయ్య రహదారి పక్కన ఉన్న టీ దుకాణం వద్దకు వచ్చి టీ త్రాగి తిరిగి ట్రస్ట్ కార్యాలయం వద్దకు నడుచుకుంటూ వెళుతున్నాడు. ఇదే సమయంలో మల్లవరం గ్రామానికి చెందిన గిరిజన యువకులు తమ ద్విచక్ర వాహనంపై గూడెం కొత్త వీధి వైపు వెళుతున్నారు. అంతర్ల వద్ద నడుచుకుని వెళుతున్న కొర్రా బాలయ్యను ద్విచక్రవాహంతో బలంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో బాలయ్యకు రెండు కాళ్లు విరిగిపోయాయి. గూడెం కొత్తవీధి మండలం పనసపల్లి గ్రామానికి చెందిన ఆదివాసి ట్రస్టు సభ్యుడు కొర్రా బాలయ్య ఆదివాసి ట్రస్ట్ వారు విశాఖపట్నం కేర్ హాస్పిటల్ (కార్పొరేట్ హాస్పటల్ ) జాయిన్ చేయడం జరిగింది . ఈయనకు రెండు కాళ్లు విరిగిపోవడం మరియు రిప్స్ లెన్స్ శరీరం మొత్తం డేమేజ్ అవడం జరిగింది, పూర్తి సహాయం బాధ్యతలు ఆదివాసి ట్రస్ట్ భరిస్తుందని ట్రస్ట్ చైర్మన్ కోరాబు బలం నాయుడు తెలియజేశారు



ఇటీవల కాలంలో ఏజెన్సీలో ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, కనీసం బండిని ఎంత వేగంతో నడపాలి అనేది అవగాహన లేకుండా నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు

# హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ రక్తదానం




- రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన రక్తదానం: ప్రారంభించిన నగర మేయర్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 26:** ఒకరి రక్త దానం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. ఆదివారం ఆమె 60 వార్డులో పి వి యస్ హెల్పింగ్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు కార్పొరేటర్ పీవీ సురేష్ ఆధ్వర్యంలో 9వ వార్షికోత్సవం మరియు రిపబ్లిక్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రక్తదానం వలన ఎందరో ప్రాణాలు కాపాడగలుగుతామని అందుకు ప్రతి ఒక్కరు సహకరించి రక్తదానాన్ని చేయాలని,వార్షికోత్సవం, రిపబ్లిక్ డే సందర్భంగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆమె అభినందనలు తెలియజేశారు విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ మరియు పివి యస్ హెల్పింగ్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ తొమ్మిదవ వార్షికోత్సవం కోసం సందర్భంగా సంస్థ ఫౌండర్ పివి సురేష్ ఆధ్వర్యంలో సేకరించిన రక్తం ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన పీవీ సురేష్ ను మేయర్ అభినందించారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఉప సంచా లకులు ఎస్.వి.రమణ





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జనవరి 26 :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం జిల్లా సమాచార పౌర సంబంధాల కార్యాల యంలో ఆదివారం ఉదయం ఉప సంచాలకులు ఎస్.వి.రమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చి, గౌరవ వందనం స్వీకరించారు. కార్యాలయ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్స్ పంచి పెట్టారు.

ఈ కార్యక్రమంలో డివిజనల్ పౌరసంబంధాల అధికారి డి.నారయణ రావు, సహాయ పౌరసం బంధాల అధికారి వి.శ్రీనివాసరావు, యం.కిషో ర్, సీనియర్ సహాయకులు వి.మాధవి, ఎవియ స్ కె.వెంకటరావు ఇతర సిబ్బంది పాల్గోన్నారు.

# కలెక్టరేట్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జేసీ









**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం, జనవరి 26 :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం కలెక్టరేట్ వద్ద ఆదివారం ఉదయం జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గౌరవ వందనం స్వీకరించారు. అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్స్ పంచి పెట్టారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలోని పార్కు వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో భాగంగా ఆ యనతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి బి.హె చ్. భవానీ శంకర్ గౌరవ వందనం సమర్పించి, గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేశారు.

ఈ కార్యక్రమాల్లో కలెక్టరేట్ పరిపాలనా అధికారి ఈశ్వరరావు, సెక్షన్ల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు రూ.10 లక్షల స్ప్రింకర్ యూనిట్లు పంపిణీ



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 26 :** ఆం.ప్ర. సూక్ష్మ నీటిపారుదల సంస్థ మరియు ఐటీడిఏ భాగస్వామ్యంతో కురుపాం, జియ్యమ్మ వలస మండలాల్లోని 10 మంది గిరిజన రైతులకు రూ.10.05 లక్షల విలువ గల బిందు మరియు తుంపర్ల సేద్య పరికరాలను (డ్రిప్ మరియు స్ప్రింకర్స్)ఐటీడిఏ ప్రోజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ ఆదివారం ఉదయం ఐటిడిఏ కార్యాలయంలో పంపిణీ చేసారు. 2024 - 25 సం.లో సూక్ష్మ నీటిపారుదల పథకం కింద 1,800 హెక్టార్ల విస్తీర్ణంలో డ్రిప్ మరియు స్ప్రింకర్స్ యూనిట్లను ఉద్యాన వ్యవసాయ రైతులకు రాయితీపై అందజేసేందుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా డ్రిప్ మరియు స్ప్రింకర్స్ యూనిట్స్ కలిగిన వాహనానికి పీఓ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఏపీ ఎంఐపీ, ఐటీడిఏ సౌజన్యంతో ఈ పథకం కింద 750 స్ప్రింకర్ల యూనిట్లను రాయితీపై గిరిజన రైతులకు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూక్ష్మ నీటిపారుదల అధికారి వి.రాధాకృష్ణ, ఐడిడిఏ ప్రోజెక్ట్ ఉద్యానవన శాఖాధికారి కె.మణి భూషణరావు, మండల సూక్ష్మ నీటిపారుదల అధికారి శాంతిస్వరూప్, డిసీఓ కిశోర్, ఇతర ఏపీఎంఐపి, ఐటిడిఏ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో

### భారత 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 26:**శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం, బురు జుపేట,,భారత 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు శ్రీ అమ్మవారి దేవస్థాన కార్యా లయ భవనం నందు కార్య నిర్వహణది కారిణి కే. శోభారాణి వారిచే త్రివర్ణ పతాకం ఎగురవే యుట జరిగినది. అనంతరం కార్య నిర్వాహ నాధికారి వారు గణ తంత్ర దినోత్సవం గూర్చి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించడమైన ది.ఈ యొక్క కార్యక్రమంలో సహాయ కార్యని ర్వాహనాదికారి కే. తిరుమలేశ్వర రావు, మరి యు ఆలయ వేద పండితులు, అర్చకులు, సి బ్బంది, సమీపంలో గల స్కూల్ విద్యార్థులు, సేవాసంఘం సభ్యులు పాల్గొన్నారు, కార్యక్రమం అనంతరము పిల్లలకు చాక్లెట్స్, అమ్మవారి ప్రసాదం పంపిణి చేయడమైనది.

# ప్రకృతి వ్యవసాయంలో ఏటీఎం పద్ధతి





**గుమ్మలక్ష్మీపురం 26, పెన్ పవర్ :** దుడ్డుకలు పంచాయతీ, దుడ్డుకలు గ్రామంలో బిడ్డిక.సురేష్ ( ఎఫ్ ఎస్.) అనే క్యాడర్ రైతు వద్ద ఆదివారం నాడు, ఆర్. వై. ఎస్ ఎస్ ( రైతు సాధికార సంస్థ) యూనిటీ ఇంచార్జ్:- మందంగి. సీతారాం సమక్షంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెడ్స్( బోదులు ) ఎత్తి, నారు విత్తనాలు బీజామృతంతో శుద్ధి చేసి నాటడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఇలా నాటుకోవటం వల్ల,

ప్రయోజనాలు, ఈ ఏటీఎం పద్ధతిలో నాటడం వల్ల రైతులకు నిరంతర ఆదాయం వచ్చి అధిక దిగుబడిని ఇస్తుందని ఆయన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి, ఎన్. గౌరీ శంకర్,( సి ఏ ), ఏ.పీ. సీ.ఎన్ ఎఫ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## జాప్ జర్నలిస్టులు జాతీయజెండాలు పంపిణీ






**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 26) :**నర్సీపట్నంలో జాప్ యూనియన్ జర్నలిస్టులు జాతీయ జెండాలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గొర్లి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని నర్సీపట్నం తహశీల్దార్ ఎల్. రామారావు ప్రారంభించారు. తొలుత ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు లంక శివకుమార్ షర్ట్ కు జాతీయ జెండాను తగిలించారు. తరువాత పాదచారులకు జాతీయ జెండాలు పంచుతూ గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రామారావు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనదేనని, ఇలాంటి ప్రజాస్వామ్య దేశంలో పుట్టడం మన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో జాప్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎలమంచిలి వేణు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోసూరి రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు జెట్టి శంకర్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు పులిగా రామ్మోహన్ మురళి మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## కాఫీ రైతులకు ఆదివాసి ట్రస్ట్ వారి సొసైటీ శుభవార్త

- కాఫీలు మార్కెట్ ధరకంటే ఐదు రూపాయలు ఎక్కువ చెల్లింపు
- కాఫీ అమ్మిన తర్వాత వచ్చే లాభంలో రైతులకు బోనస్
- ట్రస్ట్ చైర్మన్:- కె బి పడాల్





**చింతపల్లి పెన్ పవర్ జనవరి 26:-**

ఏజెన్సీ మండలలో కాఫీ రైతులకు శుభవార్త

ఆదివాసి ట్రస్ట్ వారి సొసైటీ చైర్మన్ కోరాబు బలం నాయుడు మాట్లాడుతూ ఆదివాసి రైతులు పండించిన పంటలు గిట్టుబాటు ధర కల్పించేందుకు మా సొసైటీ ఒక అడుగు ముందుకు వేస్తూ ఆదివాసి రైతుల నుండి కాఫీలు గింజలు 10 టన్నులు వరకు పార్చిమెంట్, చెర్రీ,కాఫీ గింజలు కొనుగోలు చేయడం జరిగింది ఆదివాసి ట్రస్ట్ నుండి కొనుగోలు చేస్తున్నాము

ఐ టి డి ఏ మ్యాక్స్ , జిసిసి సొసైటీ వారికి మేము పోటీ కాదు, మా ఆదివాసీల సభ్యుల నిర్ణయం మేరకు

మన గిరిజన ప్రాంతంలో ఆదివాసి ట్రస్ట్ వారి సొసైటీలో కాఫీలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది రైతుల నుండి కాఫీ కొనుగోలు చేసిన డబ్బులు తక్షణమే ఇవ్వడం జరుగుతుంది

దళారులు తూకములో మోసం చేస్తూ గిరిజన రైతులను మోసం చేస్తూ చేస్తున్నారు

మా సొసైటీ నుండి రైతుల పండించిన కాఫీలను మార్కెట్ రేటు కంటే ఐదు రూపాయలు ఎక్కువగా కొనుగోలు చేస్తాం మరియు సొసైటీ నుండి అమ్మిన తర్వాత వచ్చే లాభంలో రైతులకు బోనస్ ఇవ్వడం కూడా జరుగుతుంది రైతులకు పంటలపై ప్రకృతి విపత్తు కలిగినప్పుడు ఇన్సూరెన్స్ ( బీమా )చేసి రైతులను ఆదుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో బలరామమూర్తి జాన్ ప్రసాదు కృష్ణ అరుణ్ మరియు సభ్యులు పాల్గొన్నారు

# కొయ్యూరు మండలంలో ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు.





**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 26:** మండలంలోని 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అన్నీ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ రమేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొనీ జెండా ఆవిష్కరించారు.

ఎమ్మార్వో కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎస్ ఎల్ వి ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎస్ కె వి ప్రసాద్, పోలీస్ సర్కిల్ కార్యాలయం లో సి ఐ వెంకటరమణ, కొయ్యూరు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ ఐ కిషోర్ వర్మ, మంప స్టేషన్లో ఎస్, ఐ శంకరరావులు జాతీయ జెండా ఎగురవేయగా, ఐసిడిఎస్ కార్యాలయంలో సూపర్వైజర్లు కనకమహాలక్ష్మి, కొండమ్మ, సిబ్బంది పాల్గొనగా, సి హెచ్ స్కూల్ లో హెచ్ ఎం ఎస్ ఎన్ మూర్తి, సి హెచ్ స్కూల్ -2 లో హెచ్ ఏం మురళీకృష్ణ, బాలికల ఆశ్రమ పాఠశాలలో హెచ్ ఎం గోపాల్, కస్తూరీభా పాఠశాలలో ఎస్ ఓ పరిమళ, విద్యాశాఖ ఆఫీస్ లవద్ద ఎం ఈ ఓ రాంబాబు, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ అల్లు స్వామినాయుడు, వైస్ ప్రిన్సిపాల్ మోహనరావు లు జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలో డౌనూరు గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలోహెచ్ ఎం ప్రభుదాస్, చిట్టింపాడు లో జొరంగి సత్యనారాయణ, కొమ్మికలో హెచ్ ఎం సంధ్య, నదింపాలెం లో మహేంద్ర, శరబ్బన్నపాలెం లో అప్పలనాయుడు, పి. మాకవరం లో దేవేశ్వరావులు ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు విద్యారులతో ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని విద్యారులకు దేశ నాయకుల పోరాటాలను, తెలియజేసారు. దేశ భక్తి గేయాలు ఆలపించి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని గ్రామ సచివాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా 76 వ దినోత్సవ వేడుకలు

**గుమ్మలక్ష్మీపురం 26 పెన్ పవర్ :** దుడ్డుఖల్లు పంచాయతీలో సర్పంచ్, నిమ్మకి నీలావతి గారి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామపంచాయతీ భవనంలోనూ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జండా వందన కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, మాట్లాడుతూ ఎందరో మంది స్వాతంత్ర్య పోరాట యోధులు త్యాగఫలమే ఈ రిపబ్లిక్ డే ముఖ్య కారణమని అన్నారు, దేశం పట్ల విద్యార్థులు దేశభక్తితో ఉండాలని, నేటి బాలులే రేపటి పౌరులని,క్రమశిక్షణతో విద్యను అభ్యాసించి ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమానికి పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి ఎస్టీ మార్చ అధ్యక్షులు నిమ్మక.సింహాచలం, వైస్ ప్రెసిడెంట్:- గోల. తిరుపతిరావు, వార్డ్ మెంబర్లు :- గుమ్మడి.



నాగేశ్వరరావు, బిడ్డిక. సత్యనారాయణ, గ్రామ పెద్ద :- నిమ్మక. గౌరీ శంకర్, మరియు సచివాలయ సిబ్బంది :- వెటర్నరీ అసిస్టెంట్, లోకేష్, వెల్ఫర్ అసిస్టెంట్, గేదెల. భానుప్రియ, గ్రామ పెద్దలు స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## రాజ్యాంగ సంక్షేమ ఫలాలు పేదవాడికి అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం,





రాష్ట్ర జిసిసి ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్.

**పాడేరు,పెన్ పవర్ జనవరి 26.**అల్లూరి జిల్లా పాడేరులో గల జిసిసి ఆఫీస్ పరిధిలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం రాష్ట్ర జిసిసి ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక,ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిన శుభదినం నేడు.కుల,మత,లింగవర్ణ వివక్ష లేకుండా ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను కల్పిస్తూ,ప్రతి పౌరుడు దేశసేవకు,దేశాభివృద్ధికి పాటుపడేల ఉండాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగని రచించారని అటువంటి (భారత రాజ్యాంగం) అమలులోకి వచ్చిన రోజే గణతంత్ర దినోత్సవం ఈ సందర్భంగా స్వాతంత్ర్య కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అందరినీ స్మరించుకుంటు గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి,సంక్షేమం తో కూడిన సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని భారత రాజ్యాంగాన్ని అమలు చేస్తూ రాజ్యాంగ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందించే లక్ష్యంతో నే ప్రభుత్వము ముందుకెళ్తుందని పెద కుటుంబం ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వము పని చేస్తుందని గణతంత్ర వేడుకలకు స్వతంత్ర సామర యోధుల పోరాట స్ఫూర్తిని గుర్తు తచుకోవాలని భారత దేశానికి గొప్ప నాయకుడు

డా,బాబా సాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర జీసీసి ఛైర్మన్ కిడారి శ్రావణ్



కుమార్ అన్నారు.ఈ సందర్భంగా వారితో జిసిసి డీఎమ్ సింహాచలం,మేనేజర్ బుక్క వెంకటేష్,సూపర్డెంట్ సత్యనారాయణ,సర్పంచ్ లు పాంగి పాండురంగ స్వామి, తమార్ల సత్యనారాయణ, ఎస్ ఎస్ టి సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, డుంబ్రిగూడ మండల నాయకులు త్రినాధ్, మహేష్, బుక్క జగదీష్, అచ్చిబాబు, రాజు, అలానే నర్సింగ్ విద్యార్థినులు, జిసిసి ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## చెర్లోపాలెంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు....





**నాతవరం పెన్ పవర్ (జనవరి 26):** మండలంలో గల చెర్లోపాలెం గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు పంచాయతీ కార్యదర్శి ఎం.లోవరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు.పాఠశాలల విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ పూర్తి రాజ్యాంగబద్ధంగా పాలన సాగించుకునే రోజును గణతంత్ర దినోత్సవంగా ప్రతీ ఏటా ఘనంగా నిర్వహిస్తారన్నారు. ప్రతీ ఒక్కరు దేశ భక్తి కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ ఎన్.రమణారావు, మహిళా పోలీస్ పద్మావతి, ఏఎన్ఎం భాగ్యశ్రీ, హార్టికల్చర్ అసిస్టెంట్ వి.వసుంధర, వీఆర్వో పి.మాణిక్యాలరావు పాల్గన్నారు.

## జ్ఞానాపురం యాదవ వార్షిక వనభోజనం మహోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 26:** జ్ఞానాపురం యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శివాజీ పాలెం పార్క్ లో జరిగిన వార్షిక వనభోజనం మహోత్సవ కార్యక్రమంలో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్ఞానాపురం యాదవ సంక్షేమ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమంలో భాగంగా సీనియర్ సిటిజన్లకు సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే సంవత్సరాల దాటిన పలు వివాహ వార్షిక వేడుకలు జరుపుకుంటున్న జంటలకు సన్మానం చేశారు. అనంతరం మాట్లాడుతూ మన భోజనాలు వల్ల మనం అందరం ఒకటే అనే భావనతో పాటు, తామంతా కలిసిమెలిసి ఉండాలని ఆలోచన దృక్పథం ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుందనిఅన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రాజేష్ బాబు, కమిటీ సభ్యులు ,41 వార్డ్ కూటమి అధ్యక్షులు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు...

## ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తా,,, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి26:** ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చుడానికి కట్టుబడి ఉన్నాం. ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్.35వ వార్డుగాజుల వీధి లో విశాఖ ఓల్డ్ మోటార్ పార్ట్స్ స్కూటర్ మరియు స్క్రాప్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సర్వసభ్య సమావేశంలోఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యూనియన్ కార్యకలాపాలకు భవన నిర్మాణం తన దృష్టిలో వుందని త్వరలో సమగ్ర ప్రణాళిక ద్వారా ఎన్నికలలో ఇచ్చిన పనులను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.ముస్లిం సోదరుల అడిగిన పలు అంశాలపై త్వరలో నిర్ణయం తీసుకొని, అమలు చేస్తానని అన్నారు. అనంతరం క్రికెట్ టోర్నీ లో విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ రహ్మాన్ పెద్దలు జహంగీర్,పెద్దలు భాష అమిల్ హుళ్ళ ఖాన్.చిన్న రెహమాన్.యూనియన్ కార్యదర్శి సలాం అబ్దుల్ సలాం.పార్టీ నేతలు సౌత్ పాంట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి,పిల్లి వరలక్ష్మి లంకా త్రినాధ్ కార్యవర్గ సభ్యులు, యూనియన్ నేతలు పాల్గొన్నారు.

## గాయపడిన సీనియర్ నాయకుడికి భరోసా ఇచ్చిన చింతకాయల విజయ్....



**నాతవరం పెన్ పవర్ (జనవరి 26):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, అనకాపల్లి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షుడు ఇటంశెట్టి సీతారాం ఇటీవల ప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ మండల పార్టీ నాయకులు కలిసి ఇటంశెట్టి సీతారాం ఇంటికి వెళ్లి,ఆయనను పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అనంతరం,కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సీతారాం కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు.ఎలాంటి సహాయం అవసరమైనా,తెలుగుదేశం పార్టీ మీకు పూర్తిగా తోడుగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి రమణ,జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర,పారుపల్లి కొండబాబునేతలు విజయ్ కుమార్ మాజీ ఎంపీటీసీ అప్పిరెడ్డి మాణిక్యం, మాజీ ఎమ్ పిపి లు,పలువురు పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ సేవలకు ఉత్తమ పురస్కారం ప్రధానం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 26** :అత్యధిక సంఖ్యలో కంటి శస్త్రచికిత్సలు చేయ డంలో విశేష కృషి చేసినందుకు, గ్రామీణ ప్రాం తాల్లో వారి అసాధారణ ఔట్ రీచ్ కార్యక్రమా లకు గాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సేవలకు ప్రతి ష్ఠాత్మక ఉత్తమ (ఎన్జీవో) పురస్కారంను ప్రధా నం చేశారు. ఈ ప్రాంతంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా కార్యక్రమం ద్వారా అంధత్వాన్ని నివారించడంలో ఫౌండేషన్ యొక్క అంకితభా వం మరియు నిబద్ధతను గుర్తించి ఈ పురస్కా రం లభించింది.విశాలమైన పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఈరోజు జరిగిన గణతంత్ర దినోత్సవ వేడు కల్లో విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్ర సాద్ ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవా ర్డు బహుకరణ కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పాల్గొన్నారు. ఈ అవా ర్డును శంకర్ ఫౌండేషన్ జీఎం కె.రాధాకృష్ణన్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (పీఆర్ అండ్ లైజ న్) కె.బంగార్రాజు అందుకున్నారు. నిస్వార్థ సేవ ద్వారా సమాజంపై ఉన్నత సానుకూల ప్రభావం చూపుతున్న శంకర్ ఫౌండేషన్ లోని మొత్తం బృందం అచంచలమైన అంకితభావం, కృషికి ఈ అవార్డు నిదర్శనం.శంకర్ ఫౌండేషన్ ధర్మక ర్తల మండలి చైర్మన్ ఎం.రాందాస్, మేనేజింగ్ ట్రస్టీ ఎ.కృష్ణకుమార్ వైద్యులు, ఉద్యోగులు, పారామెడికల్ సిబ్బందిని ఈసందర్భముగా అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా చేపట్టిన డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా కార్యక్రమం పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అం దించడమే లక్ష్యంగా శంకర్ ఫౌండేషన్ పనిచే స్తోంది. ఈ కార్యక్రమంతో శంకర్ ఫౌండేషన్ యొక్క అనుసంధానం వారి విజయంలో కీలక పాత్ర పోషించింది. కే రాధాకృష్ణన్ అంధత్వ నివారణలో సమాజానికి శంకర్ ఫౌండేషన్ చేస్తు న్న సేవలను వివరించారు,2024 వ సంసత్సం లో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి లో అనేక మౌలిక సదుపాయాలు సమకూర్చి కంటి రోగు లకు అత్యాధునిక వైద్య సదుపాయాలు సత్వర మరియు నాణ్యమైన కంటి సేవలను నిర్వహిం చి సమాజ సేవకు అంకితమైనదని కే రాధాకృష్ణ న్ తెలిపారు. 2024 వ సంసత్సంలో 1,96,1 48 మంది ఔట్పషెంట్స్ కు కంటి పరీక్షలు, 33,1 75 మందికి కంటి శస్త్రచికిత్సలు నిర్వహించా మని అయన తెలిపారు. 505 ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాలను నిర్వహించి అంధత్వ నివారణకు ఆసుపత్రి చాల కృషిచేసింది, వంద లాది కుగ్రామాల్లో సామజిక కంటి వైద్య శిబిరా లను నిర్వహించి అవసరమైన కంటి సంరక్షణ ను పొందేలా చేసింది.ఫొటో శీర్షిక: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విశాఖ జిల్లా కలెక్టర్ హరేం దిర ప్రసాద్ చేతుల మీదుగా శంకర్ ఫౌండేషన్ జీఎం కె.రాధాకృష్ణన్, కె.బంగార్రాజు డిప్యూటీ జనరల్ మేనేజర్ (పీఆర్ అండ్ లైజన్) ఉత్తమ ఎన్జీవో అవార్డు ను అందుకున్న దృశ్యం.

## ఒక్కరోజు 'ముక్క' కోసం ఆరాటం,!

**అధికారులకు'మొహమాటం' సిబ్బంది చేతివాటం**

**యదేచ్ఛగా మాంస విక్రయాలు**

**అధికారుల ఆదేశాలు అంటె,,,లెక్కేలేదు**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 26**: గణతంత్ర దినోత్సవ సందర్భంగా మాంస విక్రయాలు జరపరాదని అధికారుల ఆదేశాలు పట్టని వ్యాపారస్తులు మాంస విక్రయాలు కొనసాగించారు. ఒకరోజు ముందుగానే ఏం హెచ్ ఓ .జీవీఎంసీ సిబ్బంది చికెన్ మాంసం దుకాణాల దారులకు హెచ్చరించారు ఇవేమీ పట్టణ వ్యాపారస్తులు తమ వ్యాపారం యధావిధిగా కొనసాగించారు. సిబ్బంది తూతూ మంత్రంగా దాడులు జరిపి నామమాత్రపు రుసుము వసూలు చేశారు. కొంతమంది సిబ్బంది వేసిన ఫైన్ కట్టి వ్యాపారాలను యధావిధిగా కొనసాగించారు. ఇది గమనించిన ప్రజలు అధికారుల సిబ్బంది తీరును తప్పుపట్టారు.

# గణతంత్ర స్ఫూర్తితో కార్మిక, రైతు చట్టాలను రక్షించుకుందాం







● **అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 26:**కేంద్ర బిజెపి ప్రభుత్వం లౌకిక, ప్రజాస్వామ్య హక్కులను హరించడంతో పాటు కార్మిక, రైతు చట్టాలకు తూట్లు పొడుస్తున్నదని నేడు 76వ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో కార్మిక, రైతు చట్టాలను, రాజ్యాంగ రక్షణకోసం కృషి చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. హెచ్.నరసింగరావు, ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ ఇతర అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భారతదేశంలో రాజ్యాంగ హక్కులను హరించే చర్యలకు పాల్పడటాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. లౌకికతత్వానికి తూట్లు పొడుస్తుంది. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రజల యొక్క కర్తవ్యం. నేడు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా కార్మికవర్గం, రైతాంగం సంయుక్త ఆధ్వర్యంలో ర్యాలీలు జరుగుతున్నాయి. అందులో భాగంగానే జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద నిరసన చేపట్టారు. అక్కడ నుండి ఆశీలమెట్ట వరకు ప్రదర్శనగా వెళ్ళి తిరిగి గాంధీపార్కుకు చేరుకున్నారు.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.మన్మధరావులు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ...

దేశంలో రైతాంగం 65శాతం ఉన్నా వారి పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, కార్పొరేట్ వ్యవసాయాన్ని తీసుకురావడం వంటి చర్యలకు మోడీ ప్రభుత్వం పాల్పడిరది. అదే సమయంలో కార్మిక హక్కులు కాలరాసే విధంగా కార్మిక చట్టాలను సవరించి 4 లేబర్‌కోడ్స్‌గా తెచ్చి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తోంది. కార్మిక లేబర్ కోడ్స్ రద్దుచేయాలని ఒక ప్రక్కకార్మికవర్గం పోరాడుతుంటే వాటిని ఎలాగైనా అమలు చేస్తామని మోడీ ప్రభుత్వం బరితెగిస్తుందన్నారు. కార్పొరేట్ అనూకూల విధానాలవలన దేశంలో పౌర హక్కులు కోల్పోతున్నామన్నారు. ఉద్యమాలపైన, నాయకులపైన దాడులకు పాల్పడుతున్నారన్నారు. మరోవైపు ప్రజలపై భారాలు వేసే విధంగా దళారీవవ్యస్థను ప్రోత్సహిస్తుంది. దేశంలో నిరుద్యోగం భారీగా పెరుగుతుంది. ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేయడం, మూసేయడం, ప్రవేట్ సంస్థలకు అప్పగించే పనిచేస్తున్నారన్నారు. గత నాలుగేళ్ళుగా విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకోసం, సొంతగనులు కేటాయించాలని ఉద్యమం జరుగుతున్నా మోడీ ప్రభుత్వం ఎలాగైనా ప్రైవేట్‌వారికి కట్టబెట్టే విధంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. ఈ దేశాన్ని నుండి బ్రిటీష్‌వాడిని వెళ్ళగొట్టి మన దేశాన్ని మనమే పరిపాలన చేసుకోవాలని స్వాతంత్ర్య పోరాటం చేసి ఎంతోమంది త్యాగాలు ఫలితంగా స్వాతంత్ర్యం సాధించుకున్నాం. ఈ దేశం లౌకికరాజ్యంగా ఉండాలి. మతసామరస్యాన్ని కాపాడాలి, సమాన హక్కులు కల్పించాలి, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సమానముండాలి. వెనుకు బడిన బడుగు బలహీనవర్గాలకు విద్య, వైద్యం ఉచితంగా అందించి భారతదేశాన్ని ప్రభుత్వరంగ సంస్థల ద్వారా అభివృద్ధి సాధించుకోవాలని వ్రాసుకున్న రాజ్యాంగాన్ని నేడు బిజెపి హిందూమత రాజ్యంగా మార్చడానికి, విద్య, వైద్యం, ఉపాధి ఉన్నత వర్గాలకు పరిమితమయ్యే విధంగా వ్యవహరిస్తుందన్నారు. మోడీ చర్యలతో పాటు రాష్ట్రంలో ఎన్‌డిఏకు సహకరిస్తున్న పార్టీలకు, ప్రభుత్వాల విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎపిఎఫ్‌టియు నాయకులు దేవా, ఎఐసిటియు నాయకులు శంకరరావు, ఎఐఎఫ్‌టియు నాయకులు గణేష్‌పాండా, సిఐటియు నాయకులు పి.మణి, జి.అప్పలరాజు, ఒ.అప్పారావు, పి.వెంకటరావు, వి.నరేంద్రకుమార్, కె.ఎం.కుమార్ మంగళం, టి.నూకరాజు, ఎఐటియుసి నాయకులు అచ్యుతరావు, రెహ్మాన్, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్రం రోజున అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ :-







**ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కె బి పడాల్**

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 26:**–జి మాడుగుల మండలం.నుర్మతి గ్రామంలో

డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కు ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కె బి పడాల్ ఆదివారంప్రారంభించినారు

సమావేశం లో మాట్లాడుతూ రిపబ్లిక్ డే రోజున భారత రత్న, డా%శ్రీశ్రీ% బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని భారత రాజ్యాంగం మరియు చట్టాలు, హక్కులను వివరించడం మరియు ఆదివాసి ట్రస్ట్ యొక్క విధి విధానాలు

విద్య, వైద్య ఆపరేషన్ ల గూర్చి ఈ యొక్క భారీ బహిరంగ సభలో చైర్మన్ గారు పూర్తిగా వివరించడం జరిగింది.

నుర్మతి గ్రామానికి చెందిన

జై భీమ్ ఉద్యోగస్థుల సంక్షేమ సంగ సభ్యులు మరియు గ్రామస్తులు ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కె బి . పడాల్ కలిసి ట్రస్ట్ తరుపున నుంచి మాకు సహాయం చెయ్యమని కోరగా

ఆదివాసి ట్రస్ట్ నుంచి నుర్మతి గ్రామానికి "గ్రంధాలయం" మంజూరుచెయ్యడం జరిగింది.

ఈ యొక్క డా,,బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ సమావేశం లో ట్రస్ట్ వైస్ చైర్మన్ కె చిన్నబ్బాయి చింతపల్లి, జి మాడుగుల, పాడేరు, అన్ని బ్రాంచ్ల లీడర్లు మరియు గ్రామస్తులు భారీ గా హాజరు కావడం జరిగింది.

## ఈరోజు (26-1-2025) ఉదయం 9:00 గంటలకు 75 వ వార్డు పెదగంట్యాడ జంక్షన్ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్పుడి పరదేశి ఆధ్వర్యంలో



**పెన్ పవర్ జనవరి 26:** గణతంత్ర దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యుడు తిప్పల గురుమూర్తి రెడ్డి , గాజువాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిప్పలు దేవన్ రెడ్డి విచ్చేసి అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు .

భారతీయులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు! రాజ్యాంగం అనేది ఏ దేశానికైనా రాజకీయమే కాదు, సామాజిక జీవనశైలి కూడా. రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులు మరియు స్వేచ్ఛలను వినియోగించుకోవడం ద్వారా దేశం మరియు సమాజం పురోగతి సాధిస్తాయి. మతాలు, కులాలు, వర్గాలు, భాషలు విభిన్నంగా ఉన్నప్పటికీ, ప్రతి భారతీయుడిని సమానత్వం, స్వేచ్ఛ మరియు సోదరభావం అనే దారంలో బంధించి, అందరికీ సమాన అవకాశాలను అందించడం రాజ్యాంగం యొక్క సహకారం. బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని మనం సద్వినియోగం చేసుకోవడమే కాకుండా, దానిని గౌరవించి, మన రాజ్యాంగానికి, దేశ ఐక్యతకు, సోదరభావానికి ముప్పు కలిగించే అన్ని విభజన శక్తుల నుండి రక్షించుకోవాలి. మన చివరి శ్వాస వరకు మన రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ఈ రోజు మనం కట్టుబడి ఉందాం. మన రాజ్యాంగం అద్భుతమైనది, మహత్తరమైనది, ఇది వర్ధిల్లాలి ముఖ్య అతిధులు వ్యాఖ్యానించారు.

మారేడుపూడి పరదేశి , 75 వార్డ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొందేశి శ్రీనివాస్ రెడ్డి , డీసీఎంఎస్ మాజీ చైర్ పర్సన్ పల్లా చిన్న తల్లి, కొయ్య భారతి,గంట్యాడ గురుమూర్తి, గొందేసి మహేశ్వర్ రెడ్డి, గొందేశి వెంకటరమణారెడ్డి వెంపాడ అప్పారావు, ములకలపల్లి వెంకటేష్, పిట్టారెడ్డి, పెద్దరెడ్డి గొందేశి ప్రభాకర్ రెడ్డి, కాకినాడ పెంటారావు, గేదెల మధుసూదన్, బొడ్డు గోవింద, పల్లా పెంటారావు,గొందేశి రాము, అనపర్తి వెంకటరమణ, గండిపల్లి అమ్మోరు, ఏకేటి శ్రీను తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## డంపింగ్ యార్డ్ లా ఉన్న స్మశాన వాటిక దారి.





**ఆనందపురం, పెన్ పవర్, జనవరి 26.**

. వేములవలస పంచాయతీ లో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న స్మశానవాటిక డంపింగ్ యార్డ్ ను తలపించేలా ఉంది, ప్రభుత్వాలు మారినా ప్రజల కనీససౌకర్యాలు కల్పించలేని పరిస్థితి నెలకొందని చెప్పడానికి ఇదో ఉదాహరణ,మనషి చివరి గమ్యంగా చెప్పుకునే శ్మసాన వాటిక సైతం దుర్గంద భరితంగా మారినా పట్టించుకోని వైనంనెలకొంది ,

శ్మసాన వాటికను సైతం డంపియార్డ్ గా మార్చిన ఘనత ఈ పంచాయతీకే దక్కింది , ముక్కుపుటాలు అధిరిపోయే దుర్గంధం మద్య అంత్యక్రియలు చేయాల్సిన పరిస్థితి ఇక్కడ ప్రజలది , అంత్యక్రియలకు కావలసిన నీటి బోరుకూడా పనిచేయకపోవడంతో ఇక్కడి ప్రజల అవస్థలు వర్ణనాతీతం, అయితే ఇప్పటికి అయినా సంభంధిత అధికారులు స్పందించి ఈ సమస్య ను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుచున్నారు







# కింగ్స్ ఆర్మీ 76వ గణతంత్ర వేడుకలు





## ప్రాంతీయ ఏరియా హాస్పిటల్ లో విద్యార్థుల సామాజిక సేవ

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 26:-** 76 వ గణతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కింగ్స్ ఆర్మీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పతాకావిష్కరణ అద్భుతంగా జరిగింది. అనంతరం "హ్యాపీ రిపబ్లిక్ డే "నినాదాలతో గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ చేరుకున్న విద్యార్థులు రోగులను పరామర్శించి వారికి పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. హాస్పిటల్ నర్సింగ్ సూపరెండెంట్ పద్మావతి మరియు సిబ్బంది సహకారంతో ప్రతి రోగిని పలకరిస్తూ వారికి గణతంత్ర శుభములు తెలుపుతూ విద్యార్థులు ధైర్యం చెప్పిన తీరుచూపరులను ఆకట్టుకుంది. సాటి భారతీయుడిని ప్రేమిస్తే దేశాన్ని ప్రేమించినట్లే అని విద్యార్థులు నిరూపించారని మెడికల్ సూపరెండెంట్ డాక్టర్ ప్రభావతి పిల్లలను అభినందించారు.స్కూల్ ఇంచార్జ్ హీరోజిత్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జోసెఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్,ఉపాధ్యాయులు అమర్జీత్, దివ్య తదితరులు పాల్గొన్నారు .

# 75 అడుగులు భారీ మువెన్నెల జండాను..






- **ప్రదర్శించిన గోపాలపట్నం హై స్కూల్ విద్యార్థులు**
- **మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే గణబాబు**

**గోపాలపట్నం, పెన్ పవర్, జనవరి 26 :** గణతంత్రం దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు 92వ వార్డ్,
గోపాలపట్నం ఉన్నత పాఠశాలలో మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన 75 అడుగులు భారీ మువెన్నెల జండా ను గోపాలపట్నం హై స్కూల్ నుండి నూకాంబిక అమ్మవారి ఆలయం వరకు ర్యాలీగా ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు
మాట్లాడుతూ భారతదేశమంతట గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని, మన రాష్ట్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయన్నారు. గత 5 సంవత్సరాలగా రాజ్యాంగనికి విరుద్ధంగా పాలన సాగిందని, ఈ కూటమి ప్రభుత్వంలో రాజ్యాంగ పాలన అమలు చేస్తూ ప్రజా పాలన సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డ్ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, మరియు టీడీపీ, జనసేన, బీజేపీ వార్డ్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, నరిపిన్ని సత్తిరాజు, బొడ్డేటి విజయ్, బంగారు తులసిరామ్, నరవ అనూష, ఉప్పలపాటి శివ, మంగలక్ష్మి, ప్రసాద్, స్కూల్ సిబ్బంది, ప్రసాద్ రావు, వేణుగోపాల్, సత్యకళ, నాగేంద్ర, జోగి, పూర్వ విద్యార్థులు మజ్జురి శ్రీనివాసరావు, శివాజీ, కోనేటి సత్తిబాబు, కొల్లి అప్పారావు, శ్రీకుమార్, సుబ్రహ్మణ్యం, విద్యార్థులు పాల్గున్నారు.

# అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో..

**ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**పతాకావిష్కరణ చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా దంపతులు**

**ప్రశంసా పత్రాలు పొందిన పలువురు అధికారులు**




అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 26 : జిల్లా పోలీసు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అనకాపల్లి జిల్లా పోలీసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్, మరియు వారి సతీమణి జూనియర్ సివిల్ జడ్జి నిఖిత సిన్హా జాతీయ పతాకావిష్కరణ చేసి, గౌరవ వందనం చేసి, సిబ్బందికి గణతంత్ర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జనవరి 26న భారతదేశ వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొంటున్నామన్నారు. స్వాతంత్ర్యం పొందిన అనంతరం భారతదేశంలో పరిపాలన కొరకు అత్యంత ఆవశ్యకత కలిగిన తన సొంత రాజ్యాంగం అమలు చేయాలని నిర్ణయించుకుని, రాజ్యాంగ ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ రూపొందించిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందన్నారు. అప్పటి నుంచి దేశం ప్రజాతంత్ర పరిపాలన కలిగిన సంపూర్ణ గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ ఎం.దేవ ప్రసాద్, క్రైమ్స్ అదనపు ఎస్పీ ఎల్.మోహన్ రావు, ఎస్.బి డిఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ శ్రావణి, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ పి.శ్రీనివాసరావు, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ వి.విష్ణు స్వరూప్, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఈ.శ్రీనివాసులు, డి.టి.సి డిఎస్పీ మోహన్ రావు,
ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏ.వో ఎ.రామకుమార్, ఇన్స్పెక్టర్లు/ఆర్.ఐలు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, రామకృష్ణారావు, మన్మధరావు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.
అనంతరం అనకాపల్లి పట్టణం, ఎన్.టి.అర్ మైదానం నందు ముందుగా పోలీసుల నుండి జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్ మైదానంలో జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ ఎగురవేసి, ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ పోలీసు పరేడ్ ను పరిశీలించారు. పరేడ్ కమాండర్ ఎల్.మన్మధరావు ఆధ్వర్యంలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది నిర్వహించిన కవాతు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. వివిధ శకటాల ప్రదర్శన లో జిల్లా పోలీసు తరపున మాబ్ ను కంట్రోల్ చేసే వజ్ర వాహనం, ఫోక్సో కేసు దర్యాప్తు నిమిత్తం మహిళా పోలీస్ స్టేషన్ కు చెందిన ప్రత్యేక వాహనం పాల్గొన్నాయి. జిల్లా పోలీస్ శాఖ చెందిన జాగిలాలు కలెక్టర్ కి, ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికాయి. అనంతరం జాగిలాలు గోల్డి, రీటా, వోల్గా మరియు లక్కీ జాగిలాలతో
షో నిర్వహించారు. జాతీయ సమైక్యతను చాటేలా వివిధ పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులు, కళా బృందాల సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ విజయ క్రిష్ణన్ ఐఏఎస్., 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసులకు విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన మొత్తం 70 మంది పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ వారి సమక్షంలో జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

**ప్రశంసా పత్రాలు పొందిన అధికారులు:**
అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్లు ఎస్.లక్ష్మణమూర్తి, షేక్ గఫూర్, ఎన్.గణేష్, పి.పైడపు నాయుడు, ఎల్.రేవతమ్మ, టి.కళ్యాణి, టి.వి.విజయ్ కుమార్, బి.రామకృష్ణారావు, ఎల్.మన్మధరావు మరియు ఎస్సై లు సిబ్బంది మరియు జిల్లా పోలీస్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ కె.బాలసుబ్రమణ్యం, జూనియర్ అసిస్టెంట్ టి.వెంకటరమణ, 10వ ఎ.డి.జె కోర్టు, 9వ ఎ.డి.జె కోర్టు, చోడవరం, పి.పి శ్రీ యూ.వెంకట్రావు
మరియు పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలు గౌరవ కలెక్టర్ నుండి స్వీకరించారు.





# ఆనందపురం పి హెచ్ సీ లో ముగ్గురికి ఉత్తమ రిపబ్లిక్ దినోత్సవ అవార్డులు





**ఆనందపురం, పెన్ పవర్, జనవరి 26:**విధి నిర్వహణ లో ఉత్తమ సేవలు కనపర్చిన ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యఅధికారి డాక్టర్ ఎం గంగునాయుడు, స్టాఫ్ నర్సు ఆర్. రామలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ బి. కోటేశ్వరరావు లకు రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా స్థాయి అవార్డులు లభించాయి. విశాఖపట్నం లో పోలీసు పెరేడ్ మైదానం లో ఆదివారం జరిగిన రిపబ్లిక్ దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ హరిందీర ప్రసాద్ చేతులు మీదుగా ఈ ఉత్తమ అవార్డులు అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి అవార్డులు పొందిన వీరిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగదేశ్వర రావు, జిల్లా ప్రోగ్రాం అధికారి ఉమావతి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అభినందించేరు.

# రిపబ్లిక్ దినోత్సవ రోజు అవార్డులు ప్రశంసా పత్రం

**పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్, మండల వ్యవసాయ శాఖ అధికారి**




**చింతపల్లి పెన్ పవర్, జనవరి 26:** మండలంలో విధి నిర్వహణ లో ఉత్తమ సేవలు కనపర్చిన చింతపల్లి పోలీస్ స్టేషన్ చెందిన హెడ్ కానిస్టేబుల్ వై తాతయ్య ఉత్తమ అధికారిగా మరియు మండల వ్యవసాయ అధికారి
ఉత్తమ అధికారిగా శ్రీనివాసరావు రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా స్థాయిలో అవార్డులు లభించాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ చేతుల మీదగా ప్రశంసా పత్రం తీసుకోవడం జరిగింది

# ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు.





- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.
- మొదటి బహుమతి కొయ్యూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమం పాఠశాల.
- ద్వితీయ స్థానం పొందిన శ్రీ గౌతమి ఇంగ్లీష్ మీడియం పాఠశాల పాడేరు.

**పాడేరు,పెన్ పవర్ జనవరి 26.**స్థానిక తలారి సింగి ప్రభుత్వం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మైదానంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.కొయ్యూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమం పాఠశాల విద్యార్థులు మల్ల కంబ ప్రదర్శనలో మొదటి బహుమతి గెలుచుకున్నారు. శ్రీ గౌతమి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం,హుకుంపేట మండలం ఉప్ప ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు తృతీయ స్థానాన్ని సొంతం చేసుకున్నారు.ఏజెన్సీలోని 25 పాఠశాలల విద్యార్థులు చేశారు.వ్యవసాయ శకటానికి ప్రథమ బహుమతి
వ్యవసాయ అనుబంధ శాఖలైన ఉద్యానవన శాఖ, సెరికల్చర్ శాఖలు ఏర్పాటుచేసిన శకటానికి
ప్రథమ బహుమతి లభించింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ శకటానికి ద్వితీయ బహుమతి,రహదారులు భవనాలు శాఖ,గిరిజన సంక్షేమ శాఖ,పంచాయతీరాజ్ శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన శకటానికి తృతీయ స్థానం లభించింది. వ్యవసాయ శాఖ,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రెడ్ క్రాస్ సొసైటీ,ఐసిడిఎస్,గృహ నిర్మాణ శాఖ,ఏపీ ట్రాన్స్కో, పౌరసరఫరాలు,బ్యాంకులు, రహదారులు భవనాలు, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు సంయుక్తంగా సకటాన్ని ఏర్పాటు చేశారు.అగ్నిమాపక శకటాన్ని ప్రదర్శించారు.

స్టాల్స్ ఏర్పాట్లు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుపై స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.పోలీస్,వైద్యానికి శాఖ, ఐటీడీఏ-డిఆర్డిఏ సంయుక్తంగా విడివికేలపై ప్రదర్శనస్టాలు ఏర్పాటు చేశారు.యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు చేశారు.కాఫీ బోర్డు, గిరిజన సహకార సంస్థ, ఉద్యానవన శాఖ, అగ్ని ప్రమాదాల నివారణపై స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.

కాఫీ బోర్డు స్థాలుకు ప్రథమ బహుమతి,ఉద్యానవన శాఖకు ద్వితీయ బహుమతి, అటవీ శాఖ కు తృతీయ బహుమతి సొంతం చేసుకున్నాయి.ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు, శకటాలకు,స్టాల్స్కు బహుమతులను సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ డా.ఎం జె అభిషేక్ గౌడ,ఐటీడీఏ పీవో వి. అభిషేక్,సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్,డీఎఫ్ఓ సందీప్ రెడ్డి,డిఆర్ఓ కే .పద్మలత పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.








## ఘనంగా 76.వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

- రెడ్ క్రాస్ సొసైటీ పలు సేవా కార్యక్రమాలు.










**పాడేరు,పెన్ పవర్ జనవరి 26.** 76 వ గణతంత్ర దినోత్సవాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక రెడ్ క్రాస్ కార్యాలయంలో విశిష్ట అతిధులు రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్,రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగరాజు జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల, త్యాగమూర్తుల కృషితో భారతదేశానికి స్వతంత్రం వచ్చి మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. చెవిటి మూగ వాళ్లతో ఈ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చెవిటి మూగవారికి సమాజంలో గౌరవం లభించేలా స్వయం ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం పెరేడ్ మైదానంలో నిర్వహించిన సకటాల ప్రదర్శనలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సకటాన్ని ప్రదర్శించారు.జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలను ప్లెక్సీల ద్వారా,ప్రసంగం ద్వారా ప్రదర్శించారు.అనంతరం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏఐటిజె నిర్వహించిన రక్తదాన శిబిరంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సందర్శించి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి మైగ్రేట్ అయి ఏజెన్సీలో వ్యాపారం చేసుకుంటు సేవా దృక్పథంతో రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు.ఆల్ ఇండియా తౌహీద్ జమాత్ అధ్యక్షులు అనీఫ్,కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్,అబ్దుల్ బషీద్,సర్దార్ లకు జిల్లా కలెక్టర్ అభినందించారు.మహిళలు సైతం రక్తదానం చేయడం ప్రశంసనీయమని అన్నారు.నూతన కార్యవర్గం ఏర్పడిన నుండి రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ బృందం విశేష సేవలు అందిస్తున్నారని రక్తపు నిలువలు పెంచుతున్నారని సభ్యత్వ నమోదు మరింతగా పెంచి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ బలోపేతం చేస్తామని అన్నారు.జిల్లాలోని చెవిటి మూగ వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు.రెడ్ క్రాస్ సొసైటీ సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వైస్ చైర్మన్ గంగరాజు,కార్యదర్శి గౌరీ శంకర్,కోశాధికారి సూర్యారావు లకు ప్రశంస పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ లోహితస్ కార్యవర్గ సభ్యులు ప్రసాద్ నాయుడు,సంజీవరావు, సుబ్రహ్మణ్యం, రవి , గంగ భవాని, పాట్రన్ నెంబర్ బొర్రా నాగరాజు, లైఫ్ నెంబర్ మనీ, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారి స్వర్ణ పుష్పార్చన





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 26 :** వైభవంగా శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం సింహాచలంలో స్వామివారి స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన, జరిపించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.త్రినాధరావు తెలియజేశారు. ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.



# ఈవో వి.త్రినాధరావు ఆధ్వర్యంలో..







**సింహాచలం దేవస్థానం పరిపాలన భవనంలో..**

**76వ ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు**

**సింహాచలం, పెన్ పవర్, జనవరి 26 :** నమో నారసింహ, దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం పరిపాలన భవనంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈవో వి త్రినాధరావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా ఈఓ గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సంస్కృత పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు. నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అనంతరం హాజరైన వారందరికీ స్వామివారి ప్రసాదాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు, వి పలమరాజు ఈ ఈ రాంబాబు, ఏఈఓలు రమణమూర్తి, ఆనందకుమార్ తో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## దామనపల్లి గ్రామ సచివాలయం నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గూడెం కొత్త వీధి /చింతపల్లి పెన్ పవర్ జనవరి 26:-** దామనాపల్లి గ్రామ సచివాలయంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15 భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ మన దేశాన్ని ఎలా పాలించుకోవాలి. రాజులు పద్ధతి ద్వారా. లేక బ్రిటిష్ వారు అనుసరించిన విధానాల ద్వారా అని అనేకమంది మేధావులు ఆలోచన చేసి అపర మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి నియంతృత్వంలో మన రాజ్యాంగ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు 1950 జనవరి 26వ తేదీన మన రాజ్యాంగన్ని మన జాతికి అంకితం చేయటం జరిగింది అప్పటినుండి సర్వసత్తాక సామ్యవాద ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ అవతరించటం జరిగింది. కాబట్టి జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలను మన దేశంలో నిర్వహించడం జరుగుతా ఉంది. అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సెక్రటరీ శివ నాగలక్ష్మి. సచివాల సిబ్బంది.వి ఆర్ పి. ప్రజలు పిల్లలు పాల్గొన్నారు



## గిరిజన జీవితాల్లో వెలుగులో నింపుతున్న ఐటీడీఏ.

- 50 ఏళ్లు పూర్తి చేసుకున్న పాడేరు ఐటీడీఏ.
- ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్.









**పాడేరు,పెన్ పవర్ జనవరి 26.**సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ గత 50 సంవత్సరాల నుండి గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ స్పష్టం చేశారు.ఆదివారం 76.వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1974.అక్టోబర్ 29.న ప్రభుత్వం ఐటీడీఏలను ఏర్పాటు చేసిందని చెప్పారు. 2024 అక్టోబర్ 29.కి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పైలాన్ నిర్మించామని అన్నారు.టార్చ్ బేరర్ ఆకారంలో పైలాన్ ను నిర్మించామని చెప్పారు. పైలాన్ విశిష్టతను ఆయన వివరించారు.50 ఏళ్లు పూర్తి చేసుకున్న ఐటీడీఏ సేవలు 100 ఏళ్ళు పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఐటిడిఏ సేవలతో గిరిజన జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలని,సంపూర్ణ గిరిజన అభివృద్ధి జరగాలని అన్నారు. రాజ్యాంగం వల్ల షెడ్యూల్ 5 ఏర్పడిందని షెడ్యూల్ 5 వలన ఐటీడీఏలు ఆవిర్భవించి గిరిజనులను ప్రగతి పథంలో నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం ఐటిడిఏ లో వివిధ విభాగాలు సేవలందిస్తున్న అధికారులకు, సిబ్బందికి అవార్డులను ప్రధానం చేశారు. ముందుగా స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు, గాం మల్లుదొర విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు, వి. ఎస్. ప్రభాకర్ రావు, ఎం. వెంకటేశ్వరరావు, ఐటీడీఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, డిఆర్డిఏ పిడి వి. మురళి, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఎల్ రజిని,ఏపీవో పబ్లిసిటీ పండు రాములు ,జిల్లా వైద్యానికి శాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా,గిరిజన సంక్షేమ శాఖ ఈఈ జి. డేవిడ్ రాజు, ఏఈలు దుర్గాప్రసాద్, అభిషేక్, కాఫీ ఏడి అప్పలనాయుడు, కాఫీ సిబ్బంది, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు,ఐ టి డి ఏ సిబ్బంది, వెలుగు సిబ్బంది, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## పెన్ పవర్ విలేకరిని పరామర్శించిన సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుందేరి రామకృష్ణ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి26:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నర్సీపట్నంలోని అక్షయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గూడెం కొత్త వీధి పెన్ పవర్ రిపోర్టర్ మాదిరి చంటిబాబును రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు,గూడెం కొత్త వీధి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని,అధైర్యపడవద్దు అని, ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని సర్పంచ్ రామకృష్ణ విలేఖరికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నాయకులు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, జనవరి 26 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ బొమ్మిడి రమణ









**ఎన్ఏడి, పెన్ పవర్, జనవరి 26 :** జీవీఎంసీ 90వ వార్డ్, సీతారామరాజునగర్ పార్క్ నందు పతంజలి యోగా సెంటర్, లక్ష్మీ నగర్ ఫ్ బ్లాక్ లోని ఎంపీపీ స్కూల్ నందు, కాకనినగర్లోని, కాకని నగర్ రెసిడెన్షియల్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా జీ.వీ.ఎం.సీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ బొమ్మిడి రమణ పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం, వార్డ్ లోని విశిష్ట సేవలందించిన వారికి అవార్డ్ ప్రదానోత్సవం మరియు వివిధ ఆటల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్యదర్శి కలిశెట్టి కానకరావు, యోగ సెంటర్ సభ్యులు, ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు, కాకని నగర్ అసోసియేషన్ అధ్యక్షులు, జగన్మోహన్ గారు, కార్యదర్శి సిద్ధ రాజా భాస్కర్, లలిత, ఈశ్వరి కుమారి, మురళి, రమణ, జోగా రావు, కార్మిజ్జి రమణ, తిరుమరెడ్డి హరి, గాదు వెంకట లక్ష్మీ, కార్మిజ్జి జ్యోతి, పోతల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధులకు సన్మానం.







**పాడేరు,పెన్ పవర్ జనవరి 26.**అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో 76.వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల కుటుంబీకులను జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ సాలువాలు కప్పి సన్మానించారు హుకుంపేట మండలం

ములియా పుట్టు గ్రామానికి చెందిన మోరి చిన్నయ్య, డి.చింతల వీధి గ్రామానికి చెందిన కొర్రా విశ్వనాధం సన్మానించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్,ఎస్పీ అమిత్ బార్దర్ జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ,ఐటీడీఏ పీవో వి అభిషేక్,సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# 2047 నాటికి స్వర్ణ విజయనగరాన్ని సాధిద్దాం





## గణతంత్ర దినోత్సవ సందేశంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 26. :**2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనలో భాగంగా మన జిల్లాను సువర్ణ విజయనగరంగా మార్చేందుకు ప్రణాళికా బద్దంగా కృషి చేస్తున్నా మని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ అమలులో మనవంతు పాత్రను పోషిద్దామని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఆదివారం అత్యంత ఘనంగా జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గౌరవ వందనాన్ని స్వీకరిం చారు. సాయుధ దళాల పెరేడ్ను పరిశీలించి, వారి పెరేడ్ను తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి తమ సందేశాన్ని వినిపిం చారు. జిల్లా అభివృద్ధికి రూపొందించిన ప్రణాళి కలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలి యజేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ అంశా ల్లో భాగంగా జిల్లాలో నిర్ధేశించుకున్న లక్ష్యాలు, వాటి సాధనా ప్రణాళికలను వివరించారు. గణ తంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు జాగి లాల ప్రదర్శన అబ్బుర పరిచింది. వివిధ పాఠశా లల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కా ర్యక్రమాలు ఆద్యంతమూ అహ్లాదపరిచాయి.
పలు ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలను అంది స్తున్న జిల్లా అధికారులు, సిబ్బందికి, వారి సేవ లను అభినందిస్తూ కలెక్టర్ అంబేద్కర్, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రశంసా పత్రాలను అంద జేశారు. జిల్లా అధికారుల కోసం ప్రత్యేకంగా ఈ ఏడాది రూపొందించిన ప్రశంసా పత్రం అందరినీ ఆకట్టుకుంది.
ఈ వేడుకల్లో రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నా రై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్ఏ అది తి విజయలక్ష్మి గజపతిరాజు, జిల్లా న్యాయ మూర్తి సాయి కల్యాణచక్రవర్తి, ఎస్పి వకుల్ జిందల్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డిఆర్ఓ ఎస్.శ్రీనివా సమూర్తి, ఆర్డిఓ డి.కీర్తి తదితర ప్రముఖులు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు, వివిధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







## విజయనగరం అదనపు ఎస్పీ పి.సౌమ్యలత

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 26. :**76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయ నగరం జిల్లా పోలీసు కార్యాలయంలో జనవరి 26న ఘనంగా నిర్వహించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు అదనపు ఎస్పీ పి.సౌమ్య లత ముఖ్య అతిధిగా హాజరై, జిల్లా పోలీసు కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగుర వేసారు. అనంతరం, అదనపు ఎస్పీ పోలీసు అధికారులకు, జిల్లా పోలీసు కార్యాలయ ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్ష లను తెలిపి, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఎఓ పి.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, ఆర్ఐలు గోపాల నాయు డు, పి.శ్రీనివాస రావు, ఆర్.రమేష్ కుమార్, కార్యాలయ పర్యవేక్షకులు ప్రభాకరరావు మరి యు ఇతర పోలీసు అధికారులు జిల్లా పోలీసు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు.







**పాడేరు,పెన్ పవర్ జనవరి 26.**అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టరేట్లో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ సందేశాన్ని అందజేశారు.పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు.ముందుగా కలెక్టరేట్లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఉత్తమ అవార్డ్ అందుకున్న ప్రశాంత్

**గుమ్మలక్ష్మీపురం 26, పెన్ పవర్ :** దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, వనకబడి సచివాలయం లో ఎమ్. ఎల్. హెచ్. పి (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ) గా పని చేస్తున్న, కె. ప్రశాంత్ కి ఉత్తమ ఉద్యోగి అవార్డ్ లభించింది, ఈ సందర్బంగా ఆదివారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో జరిగే 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో,గౌరవ జిల్లా కలెక్టర్:-శ్యాం ప్రసాద్, చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.
దీనికి ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ... జిల్లా కలెక్టర్ గారికి మరియు ఐ. టి. డి. ఏ. ప్రాజెక్ట్ అధికారి వారికి, సంబంధిత ఉన్నతధికారులకు కృత్ఞతలు తెలిజేశారు.



## ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విలేఖరికి ఆర్థిక సహాయం అందించిన ఉపాధ్యాయ దంపతులు



**గూడెం కొత్తవీధి/ చింతపల్లి పెన్ పవర్, జనవరి 26:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెన్ పవర్ విలేకరి మాదిరి చంటిబాబుకు సామాజిక సేవకులు, ఉపాధ్యాయులు పాడి కృష్ణ అక్షయ ఆసుపత్రికి వెళ్లి రిపోర్టర్ను పరామర్శించి ఆయనకు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాడి కృష్ణ సతీమణి రమ తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబుకు ఉత్తమ అవార్డు



**గూడెం కొత్త వీధి/చింతపల్లి పెన్ పవర్ జనవరి 26:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో గూడెం కొత్త వీధి మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబుకు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు ఏఈ సెగ్గే సూరి బాబును అభినందించారు.

# ప్రతిభా పురస్కార ప్రశంసా పత్రాలు

**ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు**





**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 26. :**విజయనగరం జిల్లా పోలీసుశాఖలో విధి నిర్వ హణలో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి 76వ గణతంత్ర దినోత్సవం సందర్భం గా జనవరి 26న పోలీసు పరేడ్ గ్రౌండ్లో నిర్వహిం చిన వేడుకల్లో జిల్లా కలెక్టరు డా. బి.ఆర్.అంబే ద్కర్, ఐఏఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రా లు పొందారు.ప్రశంస పత్రాలు పొందిన అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ డీఎస్పీ యూనివర్స్, వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్, టూ టౌన్ సిఐ టి.శ్రీ నివాసరావు, ఎస్.కోట సిఐ వి.నారాయణ మూ ర్తి, రూరల్ సిఐ బి.లక్షణ రావు, భోగాపురం రూ రల్ సిఐ జి.రామకృష్ణ, బొబ్బిలి సిఐ కే.స తీష్ కుమార్, ఎస్బి సిఐ1 ఎ.వి.లీలారావు, ఎస్బి సిఐ2 ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఆర్ఐ ఎం.టి.ఓ. ఆర్.రమేష్ కుమార్, ఆర్ఐ అడ్మిన్ ఎన్ .గోపాల నాయుడు, ఎస్.కోట ఎస్సై సీహెచ్.గంగరాజు, బుదరాయవలస ఎస్సై జే.లోకేశ్వరరావు, రా జాం ఎస్ఐ వై.రవి కిరణ్, ఆర్.ఎస్.ఐ. కే.వర ప్రసాద్, ఎఫ్.పి.బి. ఎస్సై బి.మురళీ మోహ నరావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.
ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మరియు ఇతర పోలీసు అధికారులు అభినందించారు.

## జీకే వీధి కాఫీ హార్టికల్చర్ ఉత్తమ అధికారిగా అవార్డు




**గూడెం కొత్త వీధి/ చింతపల్లి పెన్ పవర్ జనవరి 26:-** పాడేరు లో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ గారి చేతుల మీదుగా రిపబ్లిక్ దే సందర్భంగాఉత్తమసేవలు అందించినందుకు గాను శ్రీమతి కోరాబు అరుణ కుమారి మండల కాఫీ హార్టికల్చర్ అధికారి కి ఉత్తమ అవార్డు అందజేయడం జరిగింది.మండలం లో కాఫీ లైజన్ వర్కర్స్ కాగి అశోక్ కుమార్, పలాస బలరాం, వెలమ రాజారావు సేందేరి సత్తి రావు నలుగురికి కూడ ప్రాజెక్ట్ అధికారి వారి చేతుల మీదగా ఉత్తమ అవార్డ్స్ అందజేయడం జరిగింది

## టూరిజం శాఖలో స్థానిక ఆదివాసీ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించలి.

- టూరిజం శాఖలో వస్తున్న ఖర్చుఅదాయలపై స్వేతపత్రం విడుదల చేయాలి.
- ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలో సురేంద్ర డిమాండ్.




**అరకులోయ పెన్ పవర్ 26:**అరకు ఉత్సా వాలు పేరుతో జనవరి 31 నుండి ఫిబ్రవరి 2 వరకు అరకులో ప్రభుత్వం నిర్వహిస్తున్న చలిఉత్సవాలు నిర్వహిస్తు కోట్లు డబ్బులు ఖర్చుకు సిద్ధం అవుతుంది ఆదివాసులకు కావాల్సింది చలి ఉత్సవాలు కాదని ఆదివాసి సాంస్కృతిక దింశ ఉత్సవాలు నిర్వహించాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తుంది.చలి ఉత్సవాలు పేరుతో టూరిస్ట్ లకు కోట్లు ఖర్చులు పెట్టే కన్న చలికాలంలో చలికి అల్లాడుతున్న 120 సంక్షేమ హాస్టల్ లో సదువుతున్న 50 వేల మంది ఆదివాసీ విద్యార్ధిని,విద్యార్థులకు చలి దుప్పట్లు.పంపిణీ చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర డిమాండ్ చేశారు.టూరిజంలో వచ్చేఆదాయం స్థానిక ఆదివాసి అభివృద్ధికి నిబంధన ప్రకారం 25 శాతం నిధులు ఖర్చు పెట్టాలని ఉన్నఖర్చు పెట్టాకుండ.చలి ఉత్సవాలు కోసం టూరిస్ట్ లను కోట్లు ఖర్చు పెట్టడంపై విమర్శించారు.ఆదివాసీల కలలు, సాంస్కృతి రక్షణకు దీంస ఉత్సవాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.అరకులో ప్రభుత్వం నిర్వహిస్తున్న చలి ఉత్సవాలు వలన ఆదివాసి కి ఒరిగేదేమీ లేదని చలి ఉత్సవాలపేరుతో కోట్లు డబ్బులు వృథా చేయడమేనని విమర్శించారు.వివిధ టూరిజం శాఖల్లో సుమారుగా 20 కోట్లు వరకు ఆదాయం వస్తున్న స్థానిక ఆదివాసుల విద్యా వైద్యం మౌలిక వసతులు కోసం ఖర్చు పెట్టకుండా టూరిస్టులకు కోట్లు ఖర్చు పెట్టడానికి ఆదివాసి గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తున్నది.గిరిజన సాంస్కృతి రక్షణ,ఆదివాసీలకు ఉపాధి పొందే విధంగా టూరిజం అభివృద్ధి చెయ్యాలని కానీ ఆదివాసుల సాంస్కృతి నాశనం చేసే విధంగా, టూరిజం అభివృద్ధికి బినామీ పేర్లతో పెద్దపెద్ద టూరిజం లాడ్జీలు, రిసార్ట్స్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి 1/70 చట్టాన్ని తూట్లు పొడుస్తున్నారు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తుంది.టూరిజం శాఖలో అన్ని ఉద్యోగాలు స్థానిక ఆదివాసులకే కేటాయించాలని, టూరిజం శాఖలో వస్తున్న ఆదాయం ఖర్చు పై శ్వేత పత్రం విడుదల చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది.కిల్లోసురేంద్ర, ఏస్,ధర్మాన పడల్
ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామ రాజు జిల్లా అధ్యక్షుడితో పాటు జిల్లనాయకులు,జి.బుజ్జిబాబు,కె.బొజ్జయ,ఎస్,చిట్టిబు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో హెల్మెట్ ధరించడం పై పోలీసుల అవగాహన ర్యాలీ.

చింతపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు





**చింతపల్లి పెన్ పవర్ జనవరి 26 :-**చింతపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించడం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం చింతపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ మరియు సిబ్బంది బైకులపై హెల్మెట్ ధరించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. ఐ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేయడం ప్రాణాలు మీదకు తెచ్చుకోవడమేనని, నాణ్యమైన హెల్మెట్లు ధరించి మోటార్ సైకిల్ పై ప్రయాణించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని అవగాహన కల్పించారు. మనకోసం ఇంటిలో భార్యా పిల్లలు ఎదురు చూస్తుంటారని , క్షేమముగా ఇంటికి తిరిగి వెళితే వారు ఆనందంతో ఉంటారన్నారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేస్తున్న వారితో హెల్మెట్ ధరించడం పై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. కొంతమంది హెల్మెట్లు ఉన్నప్పటికీ వాటిని ధరించకుండా బండికి ఒకవైపున తగిలించి ప్రయాణం చేస్తున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదని శ ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి హనుమాన్ జంక్షన్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి భాగస్వామ్యం"వాక ధాన్"






- సింగిల్ యూస్ ప్లాస్టిక్, సైబర్ సెక్యూరిటీ అంశాలపై ప్రజలకు అవగాహన అవసరం
- సామాజిక అవగాహనలకు ఇలాంటి కార్యక్రమాలు ఊసరత ఎంతైనా ఉంది
- జీవీఎంసీ యూ సి డి పి డి సత్యవేణి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 26:**దాన్ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం ఒక సామాజిక అంశంపై వాకధాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతూ వస్తుంది.అందులో భాగంగా ధాన్ వైజాగ్ రీజియన్ ఆధ్వర్యంలో ఆదివారం "అభివృద్ధి భాగస్వామ్యం" అనే అంశంపై "వాకథాన్"బీచ్ రోడ్ సబ్ మెరైన్ వద్దనుండి కూడా పార్కు ఎంజీఎం గ్రౌండ్ వర్క్ జరిగిన భారీ వాకథాన్ నిర్వహించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ మరియు సైబర్ సెక్యూరిటీ మొదలైన అంశాలపై ఈ కార్యక్రమంలో చర్చించడం జరిగింది. 1400 మంది కళంజియ మహిళలు సబ్మెరైన్ సెంటర్ నుండి ప్రదర్శనగా ఉడా పార్క్ ఎంజీఆర్ గౌండ్ ప్రాంగణానికి చేరుకున్నారు,ఈ ర్యాలీని 18వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణి.జీవీఎంసీ 19వ వార్డు స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ నూకరత్నం.జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు.అనంతరం ఎంజీఆర్ గ్రౌండ్ నందు సభ నిర్వహించడం జరిగింది. ముందుగా ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. వైజాగ్ రూరల్ రీజియన్ కో.ఆర్డినేటర్ శ్రీ రామ్ కుమార్ స్వాగత ఉపన్యాసం చెయ్యగా, అర్బన్ %ద% కోస్టల్ రీజనల్ కో.ఆర్డినేటర్ ధనలక్ష్మి వాకథాన్ ఉద్దేశ్యాన్ని తెలియజేసారు.అదే విధంగా కార్యక్రమాన్ని స్పాన్సర్ చేసిన రెడింగ్టన్ ఫౌండేషన్ కి ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జీవీఎంసీ యూసిడి పి.డి సత్యవేణి. మాట్లాడుతూ కళంజియ మహిళలంతా ఎంతో క్రమశిక్షణగా తమ ఆర్థిక అభివృద్ధి కొరకు మాత్రమే కాకుండా ,సామాజిక అవగాహనతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం గర్వంగా ఉందని అభినందనలు తెలియజేశారు, అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణకు మహిళలంతా కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు,బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ అఫీస్ సీనియర్ మేనేజర్ మురళీ. మాట్లాడుతూ కళంజియం ఆర్థిక కార్యక్రమాలతో పాటు, ఆరోగ్య, జీవనోపాధి మరియు విద్యా కార్యక్రమాలలో సైతం ముందు పీఠిన నిలవడం గొప్పవిషయం అని అన్నారు. గత 20 ఏళ్లుగా ధాన్ ఫౌండేషన్ తో కలిసి పని చేస్తుండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ భవానీ ప్రసాద్.మాట్లాడుతూ ఈరోజుల్లో సైబర్ నేరాలు చాలా పెరిగాయని వాటి బారినపడి ఎంతో మంది నష్టపోతున్నారని దానిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఫిషరీస్ డైరెక్టర్ లక్ష్మణరావు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కిషోర్ గుప్తా, యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ హెడ్ నిచెర్ల జాని.మరియు క్యూర్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ శ్రీ లోకేష్ మరియు వివిధ సమాఖ్యల నాయకులు వెంకట రత్నం,గౌరి, దివ్య,సబిదా,ఉమా మహేశ్వరీ మాట్లాడారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో కళంజియ పొదుపు సంఘాల సభ్యులు, ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు..



# భారతదేశ అభివృద్ధిలో ప్రతీ పౌరుడు భాగస్వామ్యులు కావాలి



విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్







**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 26** :విజయనగరం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న శార్వాణీ పోలీసు సంక్షేమ ఆం గ్ల పాఠశాలలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడు కలు జనవరి 26 న ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమంకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకాన్ని ఎగురవేసారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - జీవితంలో మనం ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రతీ భారతీయ పౌరునికి రాజ్యాంగం కొన్ని హక్కులను, బాధ్యతగా వ్యవహరించేందుకు కొన్ని ప్రత్యేక విధులను అందించిందన్నారు. ప్రతీ విద్యార్ధి శాస్త్రీయ దృక్పదాన్ని అలవర్చు కోవాలని, ప్రతీ విషయం గురించి ఆలోచన చేసి, దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నత చదువుల ను అందించాలని,పిల్లలు కోరుకున్న రంగంలో రాణించేందుకు అవసరమైన ప్రోత్సాహాన్ని అం దించాలన్నారు. అదే విధంగా విద్యార్థులు తమ కు ఇష్టమైన రంగంలో రాణించేందుకు కృషి చే యాలని, దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశా లలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా ఎస్పీ వకుల్ జిం దల్ బహుమతులను, ప్రశంసా పత్రాలను ప్రదా నం చేసారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు దేశభక్తి పెంపొందించే విధంగా ప్రద ర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆహ్వాని తులను ఎంతగానో అలరించాయి. జాతీయ నాయకుల వేష ధారణలో వచ్చిన విద్యార్థులతో జిల్లా ఎస్పీ కాసేపు ముచ్చటించి,మిఠాయిలను, చాక్లెట్స్, బిస్కెట్లను పంచారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు,ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఆర్లు టి.శ్రీనివాసరావు, ఎన్. గోపాల నాయుడు,ఆర్.రమేష్ కుమార్, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలా రావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్.ఎస్.ఐ. ప్రసాద రావు, పాఠశాల ప్రిన్సిపాల్ పి.సంధ్య, పాఠశాల ఉపాధ్యాయులు,దంతేశ్వరరావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# నాతవరం లో ఘనంగా వెలగా వెంకటకృష్ణారావు పుట్టినరోజు వేడుకలు.....



- ముఖ్య అతిథిగులుగా పాల్గొన్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్,రాజేష్......
- 200 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ.......
- 200 మంది విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ.....





**నాతవరం పెన్ పవర్ (జనవరి 26):** మండల కేంద్రమైన నాతవరంలో ఆదివారం స్థానిక వర్తక సంఘం కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పారిశ్రామికవేత్త వెలగా వెంకటకృష్ణారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్,రాజేష్ జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూరిచంద్ర, ముఖ్య అతిథులుగా ఇచ్చేశారు.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలు తన సంపాదనలో కొంత సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు తన వంతు సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యచంద్ర మాట్లాడుతూ పారిశ్రామిక మెత్తగా టిడిపి పార్టీ లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పేద ప్రజలకు తన వంతు సాయం చేస్తూ మహిళలకు యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూన్న మనసున్న మారాజు వెలగా వెంకటకృష్ణారావు అని ఆయన మరెన్నో పుట్టినరోజు లు జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కొనియాడారు.అనంతరం కేక్ కట్ చేసి,వృద్ధులకు దుప్పట్లు విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు విద్యాసామాగ్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏదైనా తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, తాండవ ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ పారుపల్లి కొండబాబు,మాజీ ఎంపీపీలు నేతల విజయ్ కుమార్,సింగంపల్లి సన్యాసి దేముడు,వెలగా వెంకట కృష్ణారావు కుటుంబ సభ్యులు, మాజీ ఎంపీటీసీ అప్పిరెడ్డి మాణిక్యం,మహిళా కార్మికులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన టిడిపి అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జిల్లా టిడిపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత పతాకావిష్కరణ**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 26 :**గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత పతాకావిష్కర ణ చేశారు ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవ ర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సీతంరాజు సు ధాకర్ , భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోరాడ రాజబాబు ,ఉత్తర నియో జకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు వెల్లంకి శ్రీ భరత్ టిడిపి నాయకులు లొడగల కృష్ణ , పైల ముత్యాల నాయుడు, సారిపల్లి గోవింద్, బండారు అప్పారావు, అబ్దుల్ చిన్న రెహమాన్, వానపల్లి గాయత్రి ఫణి కుమారి , ఈతలపాక సుజాత, కోయిలాడ వెంకటేష్ ,బొడ్డేపల్లి లలిత, అక్కిరెడ్డి జగదీష్,బుచ్చా రామి రెడ్డి,పొడుగు కుమార్, కోట నరేష్, సర్వసిద్ధి అనంతలక్ష్మి, బత్తి రాజశేఖర్, అనుసూరి మధు, సెల్వ సతీష్ కుమార్, కేదారి లక్ష్మి,గొర్లె అప్పారావు, నమ్మి రవికుమార్, గొంప ధర్మారావు,పీవీ వసంతరా వు , సనపల కీర్తి, కుట్టా కార్తిక్,సారి పల్లి మహే ష్ ,జై శ్రీ,శోభన్ , మైలపల్లి శ్రీనివాసరావు, అబ్దు ల్ అనీఫ్ , వై వి వి ఆదినారాయణ, పాసర్ల అరు ణ్ ఆదిత్య ,తోట శ్రీదేవి, సౌజన్య , దువ్వాడ లక్ష్మి భార్గవి తదితరు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# చింతపల్లి మేజర్ పంచాయతీ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 26 :-**
చింతపల్లి పట్టణ ప్రాంతంలో 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అటవీశాఖ, గిరిజన కోఆపరేటివ్ సొసైటీ, పోలీస్ కార్యాలయం, విద్యాశాఖ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం కార్యాలయం, మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో ఎంపీడీవో యుఎస్ వి శ్రీనివాస్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక ఎం.పీ . పి.కోరాబనూష దేవి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం నిర్మితమైన రోజని , భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన హక్కులు విధులను గుర్తు చేసుకున్నారు. భారత రాజ్యాంగాన్ని రాయడానికి 2సంవత్సరాల 11 నెలల 18 రోజుల వ్యవధి పట్టిందన్నారు. భారత రాజ్యాంగాన్ని మొట్టమొదటిసారిగా 1949 నవంబర్ 26న ప్రవేశపెట్టారన్నారు. 19 50 జనవరి 26న సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దినోత్సవం గా ప్రతి ఏడాది భారత ప్రజలు భారత రాజ్యాంగాన్ని జరుపుకుంటున్నారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో జీవిస్తున్నామని ఆనాటి త్యాగజనుల పోరాటమే కారణమని అన్నారు. వారి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని అత్యుత్తమ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు దురియ పుష్పలత, వైస్ ఎంపిపీ గోపీనాయక శారద, ఎంఈఓ పీవీఎస్ వి ప్రసాద్, బోడం నాయుడు, టిడిపి చింతపల్లి మండల పట్టణ నాయకుడు రీమల ఆనందరావు, నాగభూషణం, పి .ఆర్ .ఏ. ఈ .బాలకిషోర్, కో ఆప్షన్ సభ్యుడు నాజర్ వల్లి, ఆయా







శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



- **జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**
- **జిల్లా ప్రగతి నివేదికను, అభివృద్ధి అంశాలను వివరించిన జిల్లా కలెక్టర్**
- **ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన జాగిలాలు,శకటాల ప్రదర్శన**

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 26 :** పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పోలీసు రక్షక దళాలు, సీఆర్పిఎఫ్,ఎన్.సి.సి క్యాడెట్లు, హెూమ్ గార్డ్స్ చేసిన విన్యాసాలు, మార్చ్ ఫాస్టు, గౌరవ వందనం తదితర అధికారిక ప్రక్రియల నడుమ గణతంత్ర వేడుకలు ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి. తొలుత వేదికకు చేరుకున్న జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ కు జిల్లా ఎస్.పి ఎస్.వి.మాధవ్ రెడ్డి స్వాగతం పలుకగా కలెక్టర్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలోని పోలీసు దళం కలెక్టర్ కు సెల్యూట్ సమర్పించగా, బ్యాండ్ బృందం జాతీయగీతాన్ని ఆలపించింది. పరేడ్ కమాండర్ స్వాగతం మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వాహనంలో పరేడ్ మైదానాన్ని సందర్శించి పోలీసు దళాల నుంచి గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించారు. అనంతరం అతిథి సభా వేదిక వద్దకు చేరుకోగా పోలీసు దళాలు కవాతు నిర్వహించాయి.



**అభివృద్ధి, సంక్షేమంలో అన్ని వర్గాల ప్రజలకు సమున్నత స్థానం**

కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రగతి నివేదికను సభా వేదిక నుంచి చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అర్హులైన వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందజేశామని పేర్కొన్నారు. అటు అభివృద్ధిలోనూ, ఇటు సంక్షేమంలోనూ అన్ని వర్గాలకు సమున్నత స్థానం కల్పించామని వివరించారు. సమ్మిళిత విధానాలతో అన్ని వర్గాల ప్రయోజనాలకు పెద్దపీట వేశామని, ఎన్నో అంశాల్లో విశేషమైన ప్రగతి సాధించామని ఉద్ఘాటించారు. బలహీన వర్గాల వారికి అండగా ఉన్నామని, మహిళలకు అన్ని విధాలా తోడుగా నిలిచామని కలెక్టర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, జిల్లాలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి తన సందేశంలో వివరించారు.

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన లిడాగ్ షో**

బిందు, లైకా, శాండీ పేరు గల పోలీసు జాగిలాలు (డాగ్స్) చేసిన ప్రదర్శన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముందుగా బిందు జాగిలం జిల్లా కలెక్టర్ కు నోటితో పుష్పగుచ్ఛాన్ని అందజేసి, సెల్యూట్ చేయగా, లైకా జాగిలం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని నోటితో అందించి సెల్యూట్ చేసింది. అనంతరం బిందు,శాండీ, లైకా చేసిన ప్రదర్శనలు ఆహుతులను ఆద్యంతం అలరించాయి.

జాతీయ సమైక్యతను చాటిచెప్పేలా వివిధ పాఠశాలలు, జూనియర్ కళాశాల విద్యార్థులు చేసిన శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి ప్రాజెక్టులు, అమలుచేసిన సంక్షేమ పథకాలు, జిల్లా యంత్రాంగం సాధించిన ప్రగతి అంశాలను తెలుపుతూ సాగిన శకటాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో జిల్లా నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు,అధికారులు,వివిధ దళాల అధికారులు,న్యాయ వ్యవస్థ ప్రముఖులు, పోలీసు అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం, వివిధ సంస్థల ప్రతినిధులు, సామాజిక సేవా కార్యకర్తలు, పాత్రికేయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**ప్రతిభా పురస్కారాలు ప్రదానం**



వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన సేవకులకు, అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రతిభా పురస్కారాలను అందజేశారు. జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న 487 మంది అధికారులు, సిబ్బందికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపి ప్రతిభా పురస్కారాలు అందజేశారు.

**స్టాళ్లను సందర్శించిన కలెక్టర్**

గణతంత్ర వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. సూక్ష్మ నీటిసాగు పథకం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, మహిళా, శిశు సంక్షేమం, వ్యవసాయ, సంప్రదాయ పంటల ఉత్పత్తి తదితర శాఖలు స్టాళ్లను ఏర్పాటుచేయగా ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయంపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి. మాధవ్ రెడ్డి, ఏఎస్పీ డా. ఓ.దిలీప్ కిరణ్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, డీ.ఆర్.డి.ఏ పథక సంచాలకులు వై.సత్యంనాయుడు, డీఐపిఆర్ఓ ఎల్.రమేష్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి టి.కనకదుర్గ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సాక్షిలో అసత్యకథనం పై లోకేష్ న్యాయపోరా టం

- సాక్షిపై పరువునష్టం కేసులో 3 వసారి క్రాస్ ఎగ్జా మినేషన్ కు మంత్రి లోకేష్
- 27న విశాఖ 12వ అదనపు జిల్లా కోర్టుకి హాజ రు కానున్న మంత్రి



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 26 :**సాక్షిపై వేసిన పరువునష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో జరగనున్న 3వసారి క్రాస్ ఎగ్జామినేషన్‌కి మంత్రి నారా లో కేష్ జనవరి 27న (సోమవారం) హాజరు కాను న్నారు. ఈ కేసులో ఇప్పటికే రెండు క్రాస్ ఎగ్జా మినేషన్స్ పూర్తికాగా, 3 వసారి లోకేష్ హాజర వుతున్నారు. సాక్షి తరపున మొత్తం 5గురు లాయర్లు వాదిస్తుండగా, మొదటి న్యాయవాది ప్రస్తుతం క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తున్నారు. చిన బాబు చిరుతిండి.25 లక్షలండి హెడ్డింగ్‌తో 201 9 అక్టోబర్ 22న సాక్షిపత్రికలో అసత్యాలు, కల్పి తాలతో ఓ స్టోరీ ప్రచురించారు. అవాస్తవాలతో ఉద్దేశపూర్వకంగా తనను డ్యామేజ్ చేయాలని ఈ స్టోరీ వేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ తన న్యాయవాదుల ద్వారా రిజిస్టర్ నోటీసుని సాక్షికి పంపించారు. సాక్షి ఎటువంటి వివరణ వేయకపోవడం, నోటీసుల కు స్పందించకపోవడంతో నారా లోకేష్ పరువు నష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేందుకు అసత్యాలతో కథనం వేశారని ఆ పిటిషన్ లో పేర్కొన్నారు. తాను విశాఖలో ఉన్నానని ప్రచురించిన తేదీల్లో అసలు విశాఖ లోనే లేనని ఖండించారు. ప్రభుత్వం ఆహ్వానం మీద వచ్చే అతిథులకు చేసిన అతిథి మర్యా దల కోసం చేసిన ఖర్చుని తనకు అంటగడుతూ తన ప్రతిష్టని మంటగలిపేందుకు ప్రయత్నించార ని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.గతంలో మంత్రిగా తాను అనేక సార్లు విశాఖపట్నం వెళ్లినా ఎయిర్ పోర్ట్ లో ఎటువంటి ప్రోటోకాల్ సౌకర్యాలు స్వీక రించలేదని స్పష్టం చేశారు. ఈ కేసులో మంత్రి లోకేష్ తరపున గుంటూరు సీనియర్ న్యాయ వాది దొద్దాల కోటేశ్వరరావు హాజరవుతున్నారు.

## కే.జి.హెచ్.విధి నిర్వహణలో ఉత్తమ సేవ ప్రశంసా పత్రం

**నర్సింగ్ సూపరిండెండెంట్ కుమారి కల్పనా మౌళి**




జిల్లా కే.జి.హెచ్.విధి నిర్వహణలో ప్రతిభ కన బర్చిన, సిబ్బందికి 76 వ గణతంత్ర దినోత్స వం సందర్భంగా జనవరి 26 న పోలీసు పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టరు డా. ఎం.ఎన్.హారెందిరా ప్రసాద్ ఐఏఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారు. కేజీహెచ్ లో విధినిర్వాహనను నిర్వహిస్తున్న నర్సింగ్ సూపరిండెండెంట్ కుమారి కల్పనా మౌళి ఉత్త మ సేవా పురస్కార ప్రశంస పత్రాన్ని కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు, విధి నిర్వహ ణలో తోటి సిబ్బంది, రోగులతో కలిసిమెలిసి విధిని నిర్వహిస్తూ సేవ చేయుటకు ముందంజ లో ఉంటూ అందరి మన్ననలు పొంది, కుమారి కల్పనా మౌళి ఉత్తమ సేవా ప్రశంసా పత్రం కలె క్టర్ మరియు కే.జి.హెచ్ సూపరిండెండెంట్ చేతు ల మీదుగా అందుకోవడం చాలా సంతోషదాయ కం, అని సిబ్బంది పలికారు.
విధి నిర్వహణలో మా వెన్నంటే ఉండి, మాకు ప్రోత్సహిస్తున్న కే.జి.హెచ్.సూపరిండెండెంట్ డాక్టర్ శివానంద్ కి ధన్యవాదాలు తెలుపుకుం టున్నానని పలికారు

## సర్పంచ్ పూర్ణిమ చేతులు మీదుగా జెండా ఆవిష్కరణ



**హుకుంపేట, పెన్ పవర్, జనవరి 26.**మండలంలో గల హుకుంపేట పంచాయతీ సచివాలయంలో రిపబ్లిక్ డే సందర్భంగా సర్పంచ్ సమిడ పూర్ణిమ చేతులు మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రిపబ్లిక్ డే ఎందుకు జరుపుకుంటామో దాని ప్రాముఖ్యత ఏమిటీ అనే దానిపై వివరించారు. గణతంత్ర దినోత్సవం రాజ్యాంగం అమలు అయిన రోజు అని, రాజ్యాంగ పితామహుడుగా అంబేద్కర్ ను పిలుస్తారన్నారు. భారతదేశ సమరయోధుల త్యాగలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ రమ, వైస్ సర్పంచ్ గోవింద్ వార్డ్ మెంబెర్స్ భాస్కర్, నూకరాజు, లక్ష్మణ్, అన్నపూర్ణ పేసా కమిటీ సభ్యులు నాగమణి, గణేష్, గోవింద్, వీర్రాజు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com